
సోమవారం 31, ఆగస్టు 2026

https://www.telugudesam.org




# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

- కరవుతో బీటలు వారిన నేలపైకి కృష్ణమ్మ పరుగులు తీస్తోంది.. దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ నల్లమల గుండెల్ని చీల్చుకుని వచ్చిన జలధారలు, ఎండిన పొలాల దాహం తీర్చేందుకు ఉరకలేస్తున్నాయి. రైతు కన్నుల్లో ఆశల పంటలు పండిస్తూ.. పుడమి గుండెల్లో పచ్చదనపు పరవళ్లు తొక్కిస్తూ.. కరవు నేల చరిత్రను మార్చే జల విప్లవానికి వెలిగొండ తొలి అడుగు పడుతోంది. రేపటి నుంచి కృష్ణమ్మ పరుగులతో కరవు నేల కొత్త చరిత్ర రాయనుంది. నెర్రలు తీస్తోన్న నేలల గొంతులు తడిపి మట్టివాసనల సస్యశ్యామలానికి జలధారల బాటలు వేసిన మహోన్నతుడి సంకల్పం నెరవేరుతోంది. ఈ జల నాగరిక జీవన విధాన ఆవిష్కరణకు కర్త, కర్మ, క్రియ -ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.



# నేడు వెలిగొండ పండుగ

## మార్కాపురం జిల్లా గడ్డపై

## నేడు కొత్త చరిత్ర ఆవిష్కృతం

- **ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగ ట్వీట్**
- **వెలిగొండ పండుగ వద్ద కలుద్దామంటూ ప్రజలకు పిలుపు**

అమరావతి (చైతన్య రథం): నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు... ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆగస్టు 31న వెలిగొండ ఫస్ట్ ఫేజ్ ప్రాజెక్టుకు కృష్ణా జలాలు విడుదల చేస్తున్న సందర్భంలో సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికపై ట్వీట్ చేశారు. "మూడు దశాబ్దాల నిరీక్షణకు ముగింపు.. మూడు జిల్లాల్లో లక్షలమంది ప్రజల భవిష్యత్తుకు తొలి అడుగు.. మార్కాపురం జిల్లా గడ్డపై సోమవారం కొత్త చరిత్ర ఆవిష్కృతం కానుంది. దాదాపు 30 ఏళ్లుగా కరువు పీడిత ప్రాంత ప్రజలు కంటున్న వెలిగొండ కల... కృష్ణమ్మ జలాలతో కళ్లముందు నిజం కాబోతోంది. కరవుతో అల్లాడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రజల కష్టాలు తీర్చాలన్న సంకల్పంతో 1996లో మొదలుపెట్టిన ప్రాజెక్టు మొదటి దశను పూర్తి చేసి సోమవారం ప్రారంభించే అవకాశం రావడం నన్ను భావోద్వేగానికి గురిచేస్తోంది. నా మనసుకు ఎంతో సంతోషానిస్తోంది.

వెలిగొండ అంటే కేవలం ఒక ప్రాజెక్టు కాదు... కరవుతో పోరాడిన రైతన్నకు భరోసా... ఫ్లోరైడ్ బాధిత కుటుంబాలకు ఆరోగ్య భద్రత... వలస వెళ్లిన యువతకు సొంతగడ్డపై భవిష్యత్తు... పేదరికంలో మగ్గిన ప్రాంతానికి ప్రగతి మార్గం....

మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టిపెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి దూసుకువచ్చే కృష్ణమ్మ జలాలు.... ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయి. అందుకే రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు...అభివృద్ధికి రెక్కలు! రేపు వెలిగొండ పండుగ దగ్గర కలుద్దాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

- ప్రాజెక్టు ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 30 ఏళ్ల కల సాకారం... ప్రజల్లో హర్షాతిరేకం
- 'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరిట వేడుకగా కార్యక్రమం



- మూడు దశాబ్దాల కల సాకారం.. వెలిగొండ తొలి దశ ఆవిష్కారం
- కరవు నేలపై కృష్ణమ్మ పరుగు.. పశ్చిమ ప్రకాశానికి జల కళ
- నల్లమల గుండెలను చీల్చిన జంట సొరంగాలు.. సాగునీటి కలకు జీవధార
- ఎడారిని తలపించిన పొలాలకు ఇక జలసిరులు.. రైతన్నకు కొత్త భరోసా
- సాగునీటితో పాటు తాగునీటికి ఊరట.. వేలాది కుటుంబాలకు వెలిగొండ వరం
- నల్లమలసాగర్‌లో కృష్ణా జలాలు.. కరువు ప్రాంతానికి కొత్త జలాశయం
- పంట పొలాల్లో పచ్చదనం.. పశ్చిమ ప్రకాశం వ్యవసాయ ముఖచిత్రంలో మార్పు
- కరువు, వలసలకు చెక్ పెట్టే దిశగా.. వెలిగొండ జలప్రవాహం
- జలాలు వస్తే నేల మారుతుంది.. నేల మారితే రైతు బతుకు మారుతుంది
- సాగునీటి భరోసాతో సేద్యం నుంచి ఉద్యాన పంటల వరకు కొత్త అవకాశాలు
- కృష్ణా జలాల రాకతో పశ్చిమ ప్రాంతంలో పారిశ్రామిక, ఆర్థిక ప్రగతికి బాటలు
- నిర్వాసితుల త్యాగాలకు గౌరవం.. పునరావాసంతో అభివృద్ధికి మానవీయ ముఖం
- వెలిగొండ కేవలం ప్రాజెక్టు కాదు.. పశ్చిమ ప్రకాశం భవిష్యత్తుకు జలహామీ

పూర్తి కథనాలు లోపలి పేజీలలో...



3

'సీఎం దూరదృష్టికి నిలువెత్తు నిదర్శనం'



7

'అనితరసాధ్యుడు సీఎం చంద్రబాబు'



6

మెగా డిఎస్సీ ఆత్మగౌరవ గర్జన



గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె, అనంతపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు కుమారుడి వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. అనంతపురం పట్టణంలోని ఎమ్‌వైఆర్ కన్వెన్షన్‌లో జరిగిన వివాహానికి హాజరై నూతన దంపతులు శివరాజు-విద్యను సీఎం చంద్రబాబు ఆశీర్వదించారు.



దివంగత శాప్ మాజీ ఛైర్మన్, టీడీపీ నేత పీఆర్ మోహన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. తిరుపతి జిల్లా సీఆర్ఎన్ కండ్రిగ గ్రామంలో జరిగిన విహహానికి హాజరై వధూవరులు డింపుల్, రాజేష్‌లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు వెలిగొండ పండుగ







- **ప్రాజెక్టు ఫేజ్-1 ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**
- **30 ఏళ్ల కల సాకారం... ప్రజల్లో హర్షాతిరేకం**
- **'వెలిగొండ జలసిరులు-అభివృద్ధికి రెక్కలు' పేరుతో వేడుకగా కార్యక్రమం**

అమరావతి, ఆగస్టు 30: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం మార్కాపురం జిల్లాలో పర్యటించనున్నారు. దశాబ్దాలుగా తీవ్ర కరవును ఎదుర్కొంటున్న మార్కాపురం జిల్లా ప్రజల చిరకాల స్వప్నమైన వెలిగొండ సాగునీటి ప్రాజెక్టు తొలిదశను ముఖ్యమంత్రి ప్రారంభించి, నీటిని విడుదల చేయనున్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో మార్కాపురం ప్రాంతంతోపాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని కరువు ప్రభావిత ప్రాంతాలకు కొత్త జీవం లభించనుంది. ముఖ్యంగా 30 ఏళ్ల క్రితం, 1996 మార్చి 5న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు, మూడు దశాబ్దాల తర్వాత అదే ప్రాజెక్టు తొలి దశను స్వయంగా ప్రారంభించడం చారిత్రక ఘట్టంగా నిలవనుంది. 'వెలిగొండ జలసిరులు- అభివృద్ధికి రెక్కలు' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తోంది.

### కరవు నేలకు కృష్ణమ్మ జలాలు

తీవ్ర వర్షాభావం, అడుగంటిన భూగర్భ జలాలు, ఫ్లోరైడ్ సమస్యలు, సాగునీటి కొరతతో దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ ప్రాంతానికి వెలిగొండ కేవలం ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు మాత్రమే కాదు... ఆ ప్రాంత భవిష్యత్తును మార్చే జీవనాధార ప్రాజెక్టు. శ్రీశైలం జలాశయం నుంచి గ్రావిటీ ద్వారా కృష్ణా జలాలను తరలించి నల్లమలసాగర్‌లో నిల్వ చేసి, ప్రధాన కాలువల ద్వారా సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, కడప జిల్లాలకు చెందిన 30 మండలాల ప్రజలకు ప్రయోజనం కలగనుంది. ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలతో సహా సుమారు 23 లక్షల మందికి తాగునీటి ప్రయోజనం చేకూరనుంది.

### తొలిదశతో కొత్త అధ్యాయం

తొలి దశ ప్రారంభం ద్వారా 10.70 టీఎంసీ కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు విడుదల చేయనున్నారు. తొలి విడతలో సుమారు 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వెలిగొండ జలాలు అందుబాటులోకి రావడం ద్వారా వ్యవసాయ రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. సాగునీటి భద్రత పెరగడంతో పంటలపై అనిశ్చితి తగ్గి, పంటల వైవిధ్యీకరణకు అవకాశం ఏర్పడుతుంది. భూగర్భ జలాలపై ఒత్తిడి తగ్గడంతోపాటు ఉద్యానవనం, అగ్రో ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలు అభివృద్ధి చెందేందుకు అవకాశాలు పెరుగుతాయి. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వలసలకు అడ్డుకట్ట పడనుంది.

### 30 ఏళ్ల ప్రయాణం... సంకల్పం నుంచి సాకారం వరకు

1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు ప్రయాణంలో ఎన్నో సాంకేతిక, ఆర్థిక, నిర్మాణపరమైన సవాళ్లు ఎదురయ్యాయి. సొరంగాల నిర్మాణం, ఫీడర్ కాలువలు, హెడ్ రెగ్యులేటర్లు, భూసేకరణ, పునరావాసం వంటి క్లిష్టమైన అంశాలను అధిగమిస్తూ ప్రాజెక్టు పనులు ముందుకు సాగాయి. 2024లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన అనంతరం వెలిగొండను అత్యంత ప్రాధాన్యతా ప్రాజెక్టుగా తీసుకుని పనులను వేగవంతం చేసింది. టన్నెల్ పనులు, ఫీడర్ కాలువలు, హెడ్ రెగ్యులేటర్లు, ఇతర అనుబంధ నిర్మాణాలతో పాటు నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పరిహారం చెల్లింపులపై ప్రత్యేక దృష్టి సారించింది. కేవలం 48 రోజుల వ్యవధిలో నిర్వాసిత కుటుంబాలకు రూ.768 కోట్ల మేర పరిహారం చెల్లింపులు జరపడం ద్వారా పనులకు వేగం తీసుకువచ్చింది. అంతేకాకుండా గెజిట్, జాబితాలో పేర్లు లేని వారికోసం మరో రూ.169 కోట్లు, 2019 తర్వాత 18 ఏళ్ల నిండినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. 'శంకుస్థాపన చేసింది చంద్రబాబు... ప్రారంభిస్తున్నదీ చంద్రబాబే' అన్న అరుదైన చారిత్రక ఘట్టానికి ఆగస్టు 31 వేదిక కానుంది. 30 ఏళ్ల క్రితం చేసిన సంకల్పం ఇప్పుడు సాకారమవుతుండటం మార్కాపురం ప్రాంత ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.


### ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉదయం 9.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి, ఉదయం 10.15 గంటలకు మార్కాపురం జిల్లా దోర్నాల మండలం గంటవానిపల్లి హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇతర ప్రముఖులు ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతారు. ఉదయం 10.25 గంటలకు రోడ్డుమార్గంలో వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేదికకు చేరుకుంటారు. ఉదయం 10.35 గంటల నుంచి 11.20 గంటల వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి... వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్--1ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ పైలాన్ ఆవిష్కరిస్తారు. అనంతరం ప్రాజెక్టు గేట్లను ప్రారంభించి వెలిగొండకు కృష్ణా జలాల విడుదల కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం 11.30 గంటలకు గంటవానిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సభ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు తిరుగు ప్రయాణమై మధ్యాహ్నం 2.15 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# కరువు నేలకు కృష్ణమ్మ జలాలు

- వెలిగొండతో రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు
- 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు.. లక్షలాది ప్రజలకు తాగునీటి భరోసా
- నాడు శంకుస్థాపన చేసిన చంద్రబాబు చేతుల మీదుగానే నేడు జాతికి అంకితం
- మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి దూరదృష్టికి నిలువెత్తు నిదర్శనం
- వెలిగొండతో కరువు, వలసలకు శాశ్వత పరిష్కారం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): దశాబ్దాలుగా కరువుతో అల్లాడుతున్న ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, వైఎస్ఆర్ కడప జిల్లాల్లోని మెట్ట ప్రాంతాల రైతుల జీవితాల్లో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కొత్త వెలుగులు నింపబోతోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సోమవారం జాతికి అంకితం చేయనున్న సందర్భం రాష్ట్ర సాగునీటి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. శ్రీశైలం జలాశయం నుంచి 43.53 టీఎంసీల కృష్ణా వరద జలాలను నల్లమల కొండల గుండా మళ్లించి, మొత్తం 4,47,300 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్టును రూపొందించారని మంత్రి తెలిపారు. మార్కాపురం జిల్లాలో 3,08,700 ఎకరాలు, ప్రకాశం జిల్లాలో 27,400 ఎకరాలు, వైఎస్ఆర్ కడప జిల్లాలో 27,200 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 84,000 ఎకరాలకు సాగునీరు అందేలా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందన్నారు.



### కరువు నేల రైతులకు భరోసా

వెలిగొండ అంటే కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు కాదు. తరతరాలుగా కరువుతో పోరాడిన రైతుకు భరోసా.. నీటి కోసం ఎదురుచూసిన గ్రామాలకు జీవనాధారం.. ఉపాధి కోసం వలస వెళ్లిన కుటుంబాలకు సొంత గడ్డపైనే బతికే అవకాశం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావం, నీటి వసతుల లేమి కారణంగా ప్రజలు కరువు కాటకాలను ఎదుర్కొంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవని అన్నారు. వెలిగొండ ద్వారా సాగునీటితో పాటు కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో లక్షలాది ప్రజలకు సురక్షిత తాగునీటి భరోసా లభిస్తుందని మంత్రి తెలిపారు. 4 జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 15.25 లక్షల మందికి కాలువల ద్వారా తాగునీటి సౌకర్యం, పశ్చిమ ప్రకాశంలోని 7 నియోజకవర్గాల్లో 1,657 ఆవాసాలకు తాగునీటి ప్రయోజనం కలగనుందన్నారు. 23 లక్షల ప్రజానీకానికి తాగునీరు అందించేందుకు ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారని తెలిపారు.

నల్లమలసాగర్ జలాశయం నిండటం, కాలువలు-చెరువులకు నీరు చేరడం వల్ల ఆయకట్టు ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి మెట్ట ప్రాంత వ్యవసాయ ముఖచిత్రమే మారే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం 30 నుంచి 60 మీటర్ల లోతులో ఉన్న భూగర్భ జలాలు కొన్ని ప్రాంతాల్లో సుమారు 8 మీటర్ల లోతులోనే అందుబాటులోకి వచ్చే అవకాశముందని ప్రాజెక్టు నివేదిక అంచనా వేసిందని పేర్కొన్నారు.

### చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం

నాడు 1996లో వెలిగొండకు శంకుస్థాపన చేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు.. నేడు అదే ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేసే చారిత్రక ఘట్టానికి నాయకత్వం వహించడం అరుదైన సందర్భం. ఒక నాయకుడి దూరదృష్టి మూడు దశాబ్దాల తర్వాత లక్షలాది మంది ప్రజల జీవితాలను ఎలా మార్చగలదో చెప్పడానికి వెలిగొండ ప్రత్యక్ష నిదర్శనం అని అచ్చెన్నాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పెండింగ్ పనుల పూర్తిలో వేగం పెంచిందన్నారు. టన్నెల్-2లో మిగిలిన 4.924 కిలోమీటర్ల బోరింగ్‌ను 23 నెలల్లో పూర్తి చేయడం, హెడ్ రెగ్యులేటర్లు, సొరంగాలు, ఫీడర్ కాలువ, తదితర కీలక పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కేవలం 26 నెలల్లో దాదాపు రూ.2,402 కోట్ల విలువైన పనులు పూర్తి చేసినట్లు, నల్లమల కొండల్లో దాదాపు 18.8 కిలోమీటర్ల పొడవుతో నిర్మించిన రెండు భారీ సొరంగాలు ఇంజినీరింగ్ అద్భుతమని మంత్రి పేర్కొన్నారు. ఈ రెండు సొరంగాల ద్వారా వరద సమయంలో కృష్ణా జలాలను నల్లమలసాగర్‌కు తరలించేలా వ్యవస్థను రూపొందించారని తెలిపారు. నల్లమలసాగర్ నుంచి తీగలేరు, గొట్టిపడియ, తూర్పు ప్రధాన కాలువల ద్వారా ఆయకట్టుకు సాగునీరు చేరుతుందని అన్నారు.

### ఈ ప్రాంత ప్రజల జీవనరేఖ

వెలిగొండ నీరు రైతు పొలానికి చేరితే అది కేవలం నీరు కాదు.. రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా. చెరువులు నిండుతాయి, భూగర్భ జలాలు పెరుగుతాయి, బోర్లు బతుకుతాయి, పంటలు పండుతాయి, గ్రామాల్లో ఉపాధి పెరుగుతుంది. ముఖ్యంగా కరువు కారణంగా జరిగే వలసలకు అడ్డుకట్ట పడుతుంది. అందుకే వెలిగొండను ఈ ప్రాంత ప్రజల జీవనరేఖగా చూడాలి అని అచ్చెన్నాయుడు అన్నారు. రైతుల సంక్షేమం, సాగునీటి భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. నదుల అనుసంధానం నుంచి పోలవరం వరకు, హంద్రీ-నీవా నుంచి వెలిగొండ వరకు నీటిని సంపద సృష్టించే శక్తిగా మార్చాలన్నదే చంద్రబాబు ఆలోచన. నేడు వెలిగొండ జాతికి అంకితం కావడం ఒక ప్రాజెక్టు ప్రారంభం మాత్రమే కాదు, కరువు సీమలో రైతుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే కొత్త అధ్యాయం అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రాష్ట్రానికి మరో అంతర్జాతీయస్థాయి ఆసుపత్రి

- విశాఖలో నేడు ఏఐజీ ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేష్
- ప్రపంచస్థాయి హెల్త్ కేర్, అకడమిక్ అండ్ రీసెర్చ్ హబ్ ఏర్పాటు
- రూ.2వేల కోట్ల పెట్టుబడి, 9వేల మందికి ఉద్యోగాల కల్పన

అమరావతి (చైతన్య రథం): ప్రజాప్రభుత్వ పాలనలో విశాఖపట్నం అంతర్జాతీయ నగరంగా రూపుదిద్దుకుంటోంది. విశాఖలో ప్రపంచస్థాయి మౌలిక మౌలిక వసతులు, పారిశ్రామికాభివృద్ధికి ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖకు ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏఐజీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. విశాఖలోని ఎండాడ ప్రాంతంలో ఏఐజీ హాస్పటల్స్ నిర్మాణానికి విద్య, ఐటీ మంత్రి నారా లోకేశ్ సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఆసుపత్రి ఏర్పాటు ద్వారా ఏపీ వాసులు ఇకపై హైదరాబాద్ వెళ్లే పనిలేకుండానే మెరుగైన వైద్యం రాష్ట్రంలోనే అందుబాటులోకి రానుంది.

### రూ.2వేల కోట్ల పెట్టుబడి, 9వేల మందికి ఉద్యోగాల కల్పన

విశాఖలో నెలకొల్పనున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ దశలవారీగా ఐదేళ్లలో 2వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 9వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. పూర్తిస్థాయి నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి సామర్థ్యం వెయ్యి పడకలకు చేరనుంది. ఓపీడీ సేవలు రోజుకు 5వేలు ఉండనున్నాయి. హైదరాబాద్‌లోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీకి చెందిన ఏఐజీ హాస్పిటల్స్.. విశాఖలో 9 ఎకరాల్లో ఆసుపత్రి క్యాంపస్, 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయనుంది. ఒకే క్యాంపస్‌లో వైద్య సేవలు, శిక్షణ, పరిశోధన, రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన కంప్లీట్ హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌ను నెలకొల్పనుంది. మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో 2028 అక్టోబర్‌నాటికి పూర్తిచేయనున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో రెండేళ్లలో పూర్తిచేయనున్నారు. ఔట్‌పేషెంట్ విభాగాన్ని రోజుకు సుమారు 5వేల మంది రోగులకు సంప్రదింపులు అందించే విధంగా రూపొందించారు.

### 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలు ఏర్పాటు

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్స్‌లో అందించే పూర్తిస్థాయి వైద్య సేవలను ప్రతిబింబించేలా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలు ఉండనున్నాయి. ప్రత్యేక మాతా శిశు విభాగం ఏర్పాటుచేయనున్నారు. ప్రత్యేకంగా కేటాయించిన 2.5 ఎకరాల ప్రాంగణంలో నర్సింగ్ కళాశాల, నర్సింగ్ సిబ్బంది కోసం హాస్టల్ నిర్మించనున్నారు. అనుబంధ ఆరోగ్య సేవలు, సాంకేతిక సిబ్బందికి పారామెడిక్ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పనున్నారు. నిరంతర విద్యా కార్యకలాపాల కోసం 500 సీట్ల ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఏఐ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. విజిటింగ్ ఫ్యాకల్టీ, డాక్టర్స్ కోసం వసతి, రోగుల సహాయకులు, బంధువుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి కల్పిస్తారు. ఆసుపత్రి పూర్తిస్థాయి కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత వెయ్యిమంది వైద్యులు సేవలందించనున్నారు.

వైద్యరంగంలో ఏఐజీ హాస్పిటల్స్‌కు 30 ఏళ్లకు పైగా అనుభవముంది. హైదరాబాద్‌లో 3 యూనిట్లు, 1,400కు పైగా పడకలు, 350కు పైగా ఐసీయు పడకలు, 600కు పైగా వైద్యులు, హెల్త్ కేర్ నిపుణులున్నారు. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా రోగులకు చికిత్స అందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌కు ఏఐజీ హాస్పిటల్స్ నిలయంగా ఉంది.

## పరిటాల రవికి సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి (చైతన్య రథం): సీమలో సామాన్యుల బతుకులు ఛిద్రమైపోతున్న వేళ... పేదల పక్షాన నిలిచి పీడిత ప్రజలకు స్వేచ్ఛను, బడుగు వర్గాలకు భద్రతను అందించిన వ్యక్తి పరిటాల రవీంద్ర అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పరిటాల రవి జయంతి సందర్భంగా ఆదివారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. "తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి కీలకపాత్ర పోషించిన పరిటాల రవి జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులు" అని పేర్కొన్నారు.

చైతన్యరథం

### కొవ్వూరు నియోజకవర్గానికి...

# మాజీ ఎమ్మెల్యే కృష్ణబాబు సేవలు చిరస్మరణీయం



- ఘనంగా దివంగత నేత విగ్రహావిష్కరణ
- పాల్గొన్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ, మంత్రి దుర్గేష్



కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు నియోజకవర్గానికి మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు నేతలు కొనియాడారు. నిస్వార్థ రాజకీయ నాయకునిగా సుదీర్ఘకాలం ప్రజలకు సేవలందించిన కృష్ణబాబు కొవ్వూరు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం శ్రమించారన్నారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కృష్ణబాబు విగ్రహావిష్కరణ మహోత్సవం దొమ్మేరు గ్రామ బస్టాండ్ సెంటర్‌లో ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. విగ్రహ ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో నాయకులందరూ కృష్ణబాబు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యనపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు, కైకలూరు, రాజానగరం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, సీనియర్ రాజకీయ నాయకులు కేవీపీ రామచంద్రరావు, మహమ్మద్ అహ్మద్ షరీఫ్, ఆంధ్రా షుగర్స్ జేఎండీ పెండ్యాల అచ్యుతరామయ్య (అచ్చిబాబు), తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి సేవ.. పూర్వజన్మ సుకృతం

- మంత్రి నారాయణ భావోద్వేగం
- నెల్లూరు నవాబుపేట మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి దంపతులు
- 1.01 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నవాబుపేటలోని అత్యంత ప్రాచీనమైన బలిజ వారి శ్రీశ్రీశ్రీమహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరగగా, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి రమాదేవితో కలసి పాల్గొని వాస్తు పూజ, అమ్మవారి హోమం నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వాగతం అందుకున్న మంత్రి దంపతులు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ అమ్మవారి సేవ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. 2019లోనే ఆలయ స్థల సేకరణ కోసం 23 అంకణాల స్థలానికి 28 లక్షల రూపాయలు అందించామని, ప్రస్తుతం దాతల సాయంతో 1.01 కోట్ల అంచనా వ్యయంతో ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి పురపాలక శాఖ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణం తలపెట్టిన దేవస్థాన కమిటీ, బలిజ సంక్షేమ నాయకులు, దాతలకు అభినందనలు తెలిపిన మంత్రి, భక్తులందరూ ఈ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక మహిళలు రాఖీలు కట్టగా ఆయన వారికి స్వీట్లు తినిపించి ఆప్యాయత చాటుకున్నారు. కార్యక్రమం అనంతరం డాక్టర్ పోకల రవి (5 లక్షలు), పప్పు నారాయణ (2 లక్షలు), సుబ్రహ్మణ్యం ( 1 లక్ష), రంగయ్య నాయుడు ( 25 వేలు) చొప్పున మొత్తం 8.25 లక్షల నగదు విరాళాలను మంత్రి నారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధు, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మతం పేరుతో రాజకీయంలో జగన్ సిద్ధహస్తుడు

- బలవంతపు మతమార్పిడులకు, మత ఘర్షణలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ
- రాజకీయ స్వార్థం కోసం దేవుళ్లను, మతాలను వాడుకోవడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య
- ఐదేళ్ల పాలనలో హిందూ మతానికి తీరని ద్రోహం
- నేడు కపట ప్రేమ చూపిస్తూ పిచ్చి ప్రేలాపనలు
- ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్

అమరావతి (చైతన్యరథం): బలవంతపు మతమార్పిడులకు, మత ఘర్షణలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాలపై జరిగినన్ని దాడులు దేశ చరిత్రలోనే ఎన్నడూ జరగలేదని, చివరకు ముస్లిం రాజుల పాలనలో కూడా ఇటువంటి దారుణాలు చోటుచేసుకోలేదని గుర్తు చేశారు. నాడు రామతీర్థంలో రాములవారి విగ్రహానికి అపచారం తలపెట్టినప్పుడు, అంతర్వేదిలో రథాన్ని తగలబెట్టినప్పుడు, విజయవాడ దుర్గమ్మ గుడిలో వెండి సింహాలను దొంగిలించినప్పుడు నోరు మెదపని మల్లాది విష్ణు, నేడు కూటమి ప్రభుత్వంపై మాట్లాడటం విడ్డూరమన్నారు. గత ప్రభుత్వంలో యథేచ్ఛగా బలవంతపు మతమార్పిడులు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాటకు తాము సంపూర్ణంగా కట్టుబడి ఉన్నామని, అందుకు తిరుగులేని ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

## వైసీపీ ద్వంద్వ వైఖరి

వైసీపీ నాయకుల ద్వంద్వ వైఖరిని, బలవంతపు మతమార్పిడి కుట్రలను ఆ పార్టీ నేతలే స్వయంగా బట్టబయలు చేశారని బుచ్చి రాంప్రసాద్ ఆధారాలతో సహా వెల్లడించారు. వైసీపీ నేత విజయసాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో పాటు, మాజీ మంత్రి జోగి రమేష్ కోడలు మేఘన స్వయంగా విడుదల చేసిన వీడియోలు వైసీపీ అసలు రంగును బయటపెట్టాయని తెలిపారు. పెళ్లికి ముందు నిశ్చితార్థ సమయంలో ఇంట్లో హిందూ దేవుళ్ల ఫోటోలు పెట్టి, పెళ్లయ్యాక జోగి కుటుంబం అసలు స్వరూపం బయటపెట్టి ఆ అమ్మాయి జీవితాన్ని నాశనం చేశారన్నారు. ఇంట్లో మూడో అంతస్తులో పూజ గది ఏర్పాటు చేసి, గంట కొట్టాలన్నా, అగరబత్తులు వెలిగించాలన్నా భయపడేలా హిందూ దేవుళ్లను కించపరుస్తూ స్వయంగా కోడలిపైనే బలవంతపు మతమార్పిడి ఒత్తిళ్లు తెచ్చిన చరిత్ర జోగి రమేష్ కుటుంబానిదేనని మండిపడ్డారు.

## ఈ విషయంలో జగన్ సిద్ధహస్తుడు..

తన రాజకీయ స్వార్థం కోసం దేవుళ్లను, మతాలను వాడుకోవడంలో జగన్మోహన్ రెడ్డి సిద్ధహస్తుడని బుచ్చి రాంప్రసాద్ దుయ్యబట్టారు. తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో సతీసమేతంగా వెళ్లే హైందవ సాంప్రదాయాన్ని పాటించలేదని, కనీసం డిక్లరేషన్‌పై సంతకం పెట్టే ధైర్యం కూడా చేయలేకపోయారని దుయ్యబట్టారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వరుణయాగం పేరుతో చెప్పులు, చొక్కాలు ధరించి యజ్ఞశాలలోకి వెళ్లి తీవ్ర అపచారం తలపెట్టారని గుర్తుచేశారు. పక్కనే మూడు కిలోమీటర్ల దూరంలో వెంకటాయపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయం ఉన్నా వెళ్లకుండా, సొంత నివాసంలో ప్రజాధనం రూ.6-7 కోట్లు ఖర్చు చేసి తాత్కాలిక సెట్టింగులు వేయించి, అందులోనూ ప్రసాదాన్ని నేలపాలు చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. చివరకు ఆయన పిన్ని.. పరమ పవిత్రమైన తిరుమల గుడిలో 'జగన్ రెడ్డి రక్షకా గోవిందా' అంటూ పాడుతూ స్వామివారికంటే జగన్‌ను గొప్పగా కీర్తించే స్థాయికి వారి మతిభ్రమణం చేరిందని ఎద్దేవా చేశారు.



## కుట్రలతో అడ్డంగా దొరుకుతున్న వైసీపీ నేతలు

ఆలయాల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతూ అడ్డంగా దొరికిపోతున్నారని ఆరోపించారు. శ్రీశైలంలో లడ్డు ప్రసాదంలో కావాలనే బొద్దింకను పెట్టి రాద్ధాంతం చేయబోగా సీసీ కెమెరాల సాక్షిగా వైసీపీ వ్యక్తే ఆ పని చేసినట్లు తేలిపోయిందన్నారు. కాకినాడకు చెందిన బద్దలి అచ్చారావు అనే వ్యక్తితో కలసి కుట్రలు పన్నడం, విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో పులిహోరలో కావాలనే మేకు పెట్టి నాటకాలు ఆడటం ప్రజలంతా చూశారని తెలిపారు. 2023లోనే తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే తిరుపతి లడ్డు నెయ్యి కల్తీపై పోరాటం చేశామని, కూటమి ప్రభుత్వం వచ్చాక సిట్, సీబీఐ దర్యాప్తుల్లో లడ్డూ కల్తీ పాపం పూర్తిగా వైసీపీదేనని తేలిపోయిందని స్పష్టం చేశారు.

గత వైసీపీ పాలనలో గుళ్లలో దొంగతనాలు జరిగితే దొంగలను వదిలేశారని, కానీ కూటమి ప్రభుత్వంలో తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీకి గురైన కేవలం 18 గంటల్లోనే ఒంగోలులో నిందితుడిని పట్టుకుని విగ్రహాన్ని టీటీడీకి అప్పగించామని తెలిపారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రాష్ట్రంలో క్రైస్తవ మతమార్పిడులు విచ్చలవిడిగా సాగాయని, 2007లో భీమవరం పీహెచ్‌సీలో హిందూ మహిళ కాన్పు సమయంలో నర్సుతో ప్రార్థనలు చేయించి ప్రభువు బిడ్డను ఇచ్చాడంటూ మభ్యపెట్టిన సంఘటనను తాను స్వయంగా చూశానని వివరించారు. భూములు, దేవుడి ఆస్తులు కబ్జా చేసిన మల్లాది విష్ణు, కరుణాకర్ రెడ్డి లాంటి వ్యక్తులు నేడు ధర్మం గురించి మాట్లాడటం సిగ్గుచేటని, హిందూ ధర్మాన్ని, దేవాలయాల పవిత్రతను కాపాడేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు.

## నేడే ఆ చారిత్రక ఘట్టం..

# వెలిగొండలోకి కృష్ణమ్మ అడుగు




*మూడు దశాబ్దాల నిరీక్షణకు నేటితో తెరపడనుంది. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభం.. నల్లమలసాగర్‌లోకి తొలిసారి కృష్ణా జలాల ప్రవేశం.. ఫేజ్-2 ప్రణాళికలు, మార్కాపురం హార్టికల్చర్ హబ్‌తో మరో అడుగు. గత వారం రోజులుగా వెలిగొండ నేపథ్యాన్ని, జాప్యాల చరిత్రను, ఇంజినీరింగ్ అద్భుతాలను, నిర్వాసితుల త్యాగాన్ని, లబ్ధిదారుల వివరాలను, జల భద్రత విజన్‌ను వరుసగా చూశాం. నేటి చారిత్రక ప్రారంభోత్సవానికి ముందు, ఏం జరగనుందో పూర్తి చిత్రాన్ని చూద్దాం. 1996లో వెలిగొండ ప్రాజెక్టుకు తానే స్వయంగా శంకుస్థాపన చేశానని, 2026లో తానే ప్రారంభించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు సందర్భాల్లో భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. 1995లో ముఖ్యమంత్రిగా ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు స్థానిక రైతులు తనను ఆప్యాయంగా కలిసిన జ్ఞాపకాలను కూడా గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్ల క్రితం అసాధ్యమనుకున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని సుసాధ్యం చేసి చూపించామని ఆయన సగర్వంగా ప్రకటించారు.*

- **30 ఏళ్ల నిరీక్షణకు తెరదించే వేళ..**
- **శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు..**
- **వెలిగొండ కథకు పరిపూర్ణతనిచ్చిన చంద్రన్న**

ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయనున్నట్టు ముఖ్యమంత్రి అధికారికంగా ప్రకటించారు. సొరంగాల గుండా శ్రీశైలం జలాశయం నుంచి కృష్ణా జలాలను తరలించి, నల్లమలసాగర్‌లోకి తొలిసారి ప్రవేశపెట్టడమే కార్యక్రమంలో అత్యంత కీలక ఘట్టం. మూడు దశాబ్దాల క్రితం వేసిన పునాది, ఇప్పుడు జలధారగా మారే ఈ క్షణం కోసం మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

### ముందస్తు ట్రయల్ రన్

వెలిగొండ ప్రాజెక్టులో నీటి విడుదలకు సంబంధించి ట్రయల్ రన్‌ను అధికారులు ఆదివారం నిర్వహించారు. కొల్లం వాగు వద్ద ప్రాజెక్టు గేట్లను ఎత్తి నీటిని సొరంగ మార్గంలోకి విడుదల చేశారు. నీటి ప్రవాహం, గేట్ల పనితీరు, సొరంగంలో నీటి తరలింపు ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈ క్రమంలో గంటవానిపల్లి క్రాస్ హెడ్ రెగ్యులేటర్ వద్ద సైరన్ మోగించి అప్రమత్తం చేశారు. సొరంగ మార్గంలో ప్రయాణిస్తున్న కృష్ణా జలాలు క్రాస్ హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకోనున్నాయి. అక్కడి నుంచి తదుపరి నీటి తరలింపు ప్రక్రియను అధికారులు పర్యవేక్షిస్తారు. సీఎం చంద్రబాబు సోమవారం అధికారికంగా వెలిగొండ నుంచి నీటిని విడుదల చేసి ప్రాజెక్టును ప్రజలకు అంకితం చేస్తారు.

### గత పాలకులపై విమర్శ

ప్రాజెక్టు ప్రారంభాన్ని ప్రకటిస్తూనే, జాప్యానికి గల కారణాలను ముఖ్యమంత్రి మరోసారి ప్రస్తావించారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు 2021 నాటికే పూర్తి కావాల్సి ఉండగా, గత పాలకుల నిర్వాకం వల్లే ఆలస్యమైందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా చిదిమేసినప్పటికీ, "సూపర్ సిక్స్" వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే, వెలిగొండవంటి కీలక ప్రాజెక్టులను తమ ప్రభుత్వం పూర్తి చేసిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ఫేజ్-2పై స్పష్టమైన లక్ష్యం

తొలి దశ ప్రారంభంతోనే ప్రభుత్వం ఆగడం లేదు. వచ్చే ఏడాది నాటికి ఫేజ్-2 పనులను కూడా పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు ఇప్పటికే ప్రకటించారు. ఫేజ్-2 పూర్తయితే అదనంగా 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు, 11.25 లక్షల మందికి తాగునీరు అందనుంది. అంటే మొత్తం ప్రాజెక్టు లక్ష్యమైన 4.47 లక్షల ఎకరాలు, 15.25 లక్షల మంది లబ్ధిదారులకు నీరు చేరేందుకు ఇక ఎంతో దూరం లేదు.

### మార్కాపురం హార్టికల్చర్ హబ్

వెలిగొండ జలాలతో పాటు, ఆ ప్రాంత ఆర్థిక అభివృద్ధికి మరో ముఖ్యమైన అడుగు కూడా పడనుంది. మార్కాపురంలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. సాగునీరు అందుబాటులోకి వచ్చాక, పండ్లు, కూరగాయల సాగుకు అనువైన ఈ ప్రాంతంలో హార్టికల్చర్ హబ్ ద్వారా రైతులకు అదనపు ఆదాయ మార్గాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, నిల్వ వసతులు అందుబాటులోకి రానున్నాయి. వెలిగొండ నీరు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆర్థికంగా అధిక రాబడినిచ్చే ఉద్యాన పంటలవైపు కూడా ఈ ప్రాంతాన్ని నడిపించనుంది.

### తుంగభద్రకు సహకారం

వెలిగొండతోపాటు, ఇటీవల తుంగభద్ర డ్యాంకు గేట్లు అమర్చడంలో కూడా తమ ప్రభుత్వం సహకరించినట్లు మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ నీటిపారుదల ప్రాజెక్టులను ప్రాధాన్యతల వారీగా పూర్తి చేస్తామన్న హామీకి ఇది కూడా నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

### ఒక శకం ముగింపు.. మరో శకం ఆరంభం

1991లో అధ్యయనంతో మొదలైన ఆలోచన.. 1996లో శంకుస్థాపనతో రూపుదిద్దుకుంది.. 2005-06లో నిర్మాణం మొదలైంది. మూడు దశాబ్దాలపాటు అనేక ప్రభుత్వాలు, వేలాది మంది ఇంజినీర్లు, కార్మికులు, నిర్వాసిత కుటుంబాల సహకారంతో ఇప్పుడు తుది దశకు చేరింది. ఆగస్టు 31న జరిగే ప్రారంభోత్సవం ఈ సుదీర్ఘ ప్రయాణానికి ముగింపు కాదు -కరవు ప్రాంతాల ప్రజల జీవితాల్లో కొత్త శకానికి నాంది. నల్లమల కొండలను దాటి కృష్ణమ్మ తొలిసారి ఈ కరవు నేలలను పలకరించే ఈ చారిత్రక క్షణం కోసం యావత్ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం పడిన విత్తనం రేపటితో పూర్తి జలధారగా మారనుంది.

**- మహాదేవ**



# అలల సాక్షిగా ఉపాధ్యాయుల ఆగ్రహఘోష

- విశాఖ వేదికగా మెగా డీఎస్సీ 'ఆత్మగౌరవ గర్జన'
- సాగరతీరంలో నిరసనలు, నిప్పులు చెరిగే నినాదాలు
- అసత్య ప్రచారాలపై ఉపాధ్యాయుల సమరశంఖం
- విక్టరీ ఎట్ సీ నుంచి ఆర్కే బీచ్ వరకు మెగా డీఎస్సీ టీచర్ల భారీ ర్యాలీ
- ఉమ్మడి 4 జిల్లాల నుంచి తరలివచ్చిన ఉపాధ్యాయులు
- డీఎస్సీపై తప్పుడు ఆరోపణలను బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రతిన
- 16 వేల కుటుంబాల్లో మంత్రి లోకేష్ వెలుగులు నింపారని కృతజ్ఞతలు

విశాఖపట్నం (చైతన్యరథం): రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని కష్టపడి ఉద్యోగం తెచ్చుకుంటే నిరాధార నిందలతో తమ తెలివి తేటలను, శ్రమను అవమానిస్తున్న వైసీపీపై డీఎస్సీ-2025 ఉపాధ్యాయులు భగ్గుమన్నారు. ప్రతిభతో, కష్టంతో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల ఆత్మగౌరవం విశాఖ వేదికగా గర్జించింది. రెండు కిలోమీటర్ల మేర సముద్ర తీరమంతా ఉపాధ్యాయుల నిరసనతో, నిప్పులు చెరిగే నినాదాలతో హోరెత్తిపోయింది. డీఎస్సీ నియామకాలపై జరుగుతున్న అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలను తిప్పికొట్టేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ నిరసన గళాన్ని వినిపించారు.

కూటమి ప్రభుత్వ హయాంలో అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని ఖండిస్తూ ఉపాధ్యాయులు ఆదివారం విశాఖలో భారీ స్థాయిలో ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. సాగర తీరంలో విక్టరీ ఎట్ సీ నుంచి ఆర్కే బీచ్ వరకు నిర్వహించిన మెగా ర్యాలీలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు చెందిన ఉపాధ్యాయులుఈ పాల్గొన్నారు. డీఎస్సీపై తప్పుడు ప్రచారం ఆపాలి.. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని గౌరవించాలి అనే సందేశంతో విశాఖలో టీచర్ల గళం మార్మోగింది.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మెగా డీఎస్సీతో 16వేల కుటుంబాల్లో వెలుగులు తీసుకొచ్చిన మంత్రి నారా లోకేష్‌పై ప్రశంసలు కురిపించారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిభ, మెరిట్ ఆధారంగా తాము ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించామన్నారు. తమపై రాజకీయ నాయకులు నిందలు వేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కష్టార్జిత విజయాన్ని రాజకీయ కోణంలో విమర్శించడం ద్వారా వేలాది మంది అభ్యర్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. డీఎస్సీ-2025 నియామకాలపై అసత్య ఆరోపణలు, విషప్రచారం మానుకోవాలని హితవుపలికారు. ప్రతిభతో ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని స్పష్టం చేశారు. డీఎస్సీపై ఇదే విధంగా తప్పుడు ఆరోపణలు కొనసాగిస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఆ పార్టీ తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు. అసత్య ఆరోపణలను బంగాళాఖాతంలో కలిపేసేందుకే విశాఖలో ర్యాలీ నిర్వహించామన్నారు. ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఇకపై సహించేది లేదని స్పష్టం చేస్తూ ర్యాలీ కొనసాగింది.

### కష్టం, ప్రతిభతోనే..

ఏళ్ల తరబడి ఉద్యోగం కోసం ఎదురుచూసిన అభ్యర్థులు రేయింబవళ్లు శ్రమించి డీఎస్సీకి సిద్ధమయ్యామన్నారు. పోటీ పరీక్షలో తమ ప్రతిభను నిరూపించుకుని ఉపాధ్యాయులుగా ఎంపికయినవారి కష్టాన్ని, ప్రతిభను శంకించేలా రాజకీయ ఆరోపణలు చేయడం తమను అవమానించడమేనని ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామకాలపై నిరాధార ఆరోపణలు చేస్తూ.. వేలాది మంది ఉపాధ్యాయుల భవిష్యత్తును, వారి కుటుంబాల ఆశలను కించపరిచే ప్రయత్నాలను ఇక సహించబోమని స్పష్టం చేశారు. పాఠాలు చెప్పే తమను రాజకీయాలకు లాగకుండా.. వాస్తవాలను తెలుసుకోవాలని హితవు పలికారు.

### అసత్యాలకు సమాధానం..

విశాఖలో ఉపాధ్యాయుల భారీ ర్యాలీ కేవలం నిరసన కార్యక్రమంగా కాకుండా.. తమ ప్రతిభ, కష్టం, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు వారు ఇచ్చిన బలమైన సందేశంగా నిలిచింది. డీఎస్సీపై అసత్య ప్రచారాలను తిప్పికొట్టి, మెరిట్‌తో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో నిర్వహించిన 'చలో విశాఖ' కార్యక్రమం విజయవంతమైంది. విశాఖ ఆత్మగౌరవ గర్జన ర్యాలీలో కొందరు ఉపాధ్యాయుల ఆవేదన **వారి మాటల్లోనే...**

### బంగాళాఖాతంలో కలిపేందుకే.. : దేవుడు



మాపై జరిగిన అవమానాలను బంగాళాఖాతంలో కలిపేయడానికి విశాఖ వచ్చాం. డీఎస్సీ నోటిఫికేషన్ ఫీజు రూ.250లు అధికంగా పెంచి నిరుద్యోగులను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. మాపై వస్తోన్న అసత్య ఆరోపణలను కర్నూలు కొండారెడ్డి బురజుకి వెళ్లి దీశాం.. అయినా వైసీపీ నాయకుల తీరు మారలేదు. విజయవాడలో సమాధి చేసి చివరగా నేడు ఈ అసత్య ఘోషను బంగాళాఖాతంలో కలిపేయడానికి ఇక్కడికి వచ్చాం. వైసీపీ నాయకుల విష ప్రచారాలను నిరుద్యోగులు నమ్మకండి. త్వరలోనే మరో డీఎస్సీ ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇప్పటి నుంచి ప్రిపరేషన్ ప్లాన్ చేయండి.

### మా కష్టంతో రాజకీయం చేయవద్దు: శంకర్



మా అమ్మ యాచక వృత్తి చేస్తూ రెక్కలు ముక్కలు చేసుకుని నన్ను చదివించింది. కులాంతర వివాహం చేసుకున్నందుకు ఊరి నుంచి బహిష్కరణకు గురై అనేక కష్టాలు అనుభవించా. 13 ఏళ్ల పాటు అలుపెరగక పోరాడి మా ఊరిలోనే నా ఆత్మగౌరవాన్ని నిలబెట్టే ఉద్యోగం సాధించాను. మెగా డీఎస్సీ నా జీవితాన్ని గెలిపించి, సమాజంలో నాకూ నా కుటుంబానికీ గౌరవం తెచ్చింది. గతంలో ఎన్నికల సమయంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కూడా నేను పాటలు పాడాను. కష్టపడి సాధించుకున్న ఉద్యోగాలపై రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని జగన్‌కు సూచిస్తున్నా. మా కష్టానికి ఫలితంగా వచ్చిన ఉద్యోగాలపై బురదజల్లడం అత్యంత దారుణం. పేదరికాన్ని జయించి నిలిచిన మాలాంటి వారి జీవితాలతో రాజకీయం చేయొద్దు.

### ఆధారాలు చూపించండి..: షహనాజ్



గురువు అంటే కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదు, భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత. సాక్షాత్తూ బ్రహ్మతో సమానంగా కొలిచే గురు స్థానంలో ఉన్న మాపై కొందరు నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు. వాక్ స్వాతంత్ర్యం అంటే ఇతరుల జీవితాలపై అకారణంగా బురద జల్లడమేనా? ప్రభుత్వ నియమ నిబంధనలన్నీ తూచా తప్పకుండా పాటిస్తూ, ఎంతో శ్రమించి ఉద్యోగం సాధించుకున్న మమ్మల్ని నేరస్థులుగా చూపే హక్కు మీకెవరిచ్చారు? స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం పొందడం అంత సులువు కాదు, ఎన్నో కఠినమైన పరీక్షలు, నిరూపణలు దాటి సాధించుకున్నాం. మాపై ఆరోపణలు చేస్తున్న వారికి దమ్ముంటే కోర్టులో ఆధారాలతో నిరూపించాలి. మంత్రి లోకేష్ విసిరిన సవాల్‌కు కూడా వీరు ఎలాంటి ఆధారాలూ చూపించలేకపోయారు. సముద్రంలా ప్రశాంతంగా ఉన్న మమ్మల్ని ఇంకా మానసిక క్షోభకు గురిచేస్తే, ఆ ఆగ్రహం సునామీలా మారి మిమ్మల్ని ముంచెత్తుతుందని హెచ్చరిస్తున్నాం.

### అత్యంత పారదర్శకంగా..: కొండబాబు



ఎంతో కష్టపడి సాధించుకున్న ఉద్యోగాలను ప్రశాంతంగా చేసుకోనీయకుండా తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారు. మెగా డీఎస్సీపై కొందరు చేస్తున్న అసత్య, నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎంతో శ్రమకోర్చి, రాత్రీ పగలూ కష్టపడి ఉద్యోగం సాధించుకున్న మమ్మల్ని తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారు. మెగా డీఎస్సీ అత్యంత పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించారు. పవిత్రమైన ఎంపిక ప్రక్రియపై కొందరు పనిగట్టుకుని చేస్తున్న నిరాధారమైన, అసత్య ఆరోపణలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తప్పుడు ప్రచారాల వల్ల మేమంతా తీవ్ర కలతకు, మానసిక క్షోభకు గురవుతున్నాం. మా ఆత్మగౌరవాన్ని, అర్హతను శంకించేలా చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికే మేమంతా ఒక్కటై మా గళాన్ని వినిపిస్తున్నాం.



### అజ్ఞానంతో మాట్లాడుతున్నారు

**- కృష్ణమనాయుడు**

*అంధకారంలో ఉన్న వైసీపీ నాయకులు అజ్ఞానంతో మెరిట్ జాబితా గురించి మాట్లాడుతున్నారు. ఆగస్టు 22, 2025నాడు మెరిట్ జాబితా విడుదలైన విషయం వైసీపీ నాయకులకు తెలియదా? అదే సంవత్సరం సెప్టెంబర్ 15న ఫైనల్ సెలక్షన్ లిస్టు కూడా విడుదల చేశారు. మెగా డీఎస్సీ మొత్తం పారదర్శకంగా, న్యాయ బద్ధంగా జరిగింది. మెరిట్ జాబితాపై వస్తోన్న ఆరోపణలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. బంగాళాఖాతం సాక్షిగా మెరిట్ పై వస్తోన్న విష ప్రచారాన్ని సమాధి చేస్తున్నాం.*



### అక్రమాలకు ఆస్కారమే లేదు

**- సత్యనారాయణ**

*మెగా డీఎస్సీలో పేపర్ లీక్ కావడానికి ఎటువంటి ఆస్కారం లేదు. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా జరిగిన పరీక్షా ఎలా లీక్ అవుతుంది. 40వేల ప్రశ్నల్లో ఎవరికి ఏం ప్రశ్న వస్తుందో చివరి క్షణం వరకు ఎవరికీ కచ్చితంగా తెలియదు. ఇలాంటి అసత్య ఆరోపణలను బంగాళాఖాతం సాక్షిగా సమాధి చేస్తున్నాం. మెగా డీఎస్సీ ద్వారా మా జీవితాల్లో వెలుగులు పంచిన మంత్రి నారా లోకేష్‌కి కృతజ్ఞతలు. వైసీపీ నాయకుల మాటల్లో పడి నిరుద్యోగులు ప్రిపరేషన్ ఆపకండి.. త్వరలోనే మరో డీఎస్సీ రాబోతుంది.*



### ప్రజాగ్రహ సునామీలో కొట్టుకుపోతారు

**- షేక్ యూసఫ్**

ప్లంబర్‌గా పనిచేస్తూ కష్టపడుతున్న నా జీవితంలో వెలుగులు నింపింది మెగా డీఎస్సీ. ఉన్న 3 పోస్టుల్లోనే ఒకటి సాధించాలని రాత్రీపగలూ కష్టపడి చదివి ఉద్యోగం పొందాను. పారదర్శకంగా ఉద్యోగం సాధించిన మాలాంటి వారిపై అసత్య ప్రచారాలు చేయడం సబబు కాదు. మాలాంటి కష్టజీవులపై అసత్య ప్రచారాలు చేస్తే ప్రజాగ్రహం అనే సునామీలో కొట్టుకుపోతారు. పూర్తి పారదర్శకంగా ఉద్యోగాలు సాధిస్తే అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గం. మెగా డీఎస్సీ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను సహించేది లేదు.



### క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు

**- సతీష్**

క్రీడలపై కనీస అవగాహన లేకుండా కొందరు స్పోర్ట్స్ కోటాపై వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. పేకాటకు, బ్రిడ్జ్ క్రీడకు తేడా తెలియని వాళ్లు రాజకీయ నాయకులా? అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న క్రీడలను కించపరచడం వారి అజ్ఞానానికి నిదర్శనం. ఎన్నో ఏళ్లు కష్టపడి మెడల్స్ సాధించి నిబంధనల ప్రకారమే ఉద్యోగాలు పొందాం. స్పోర్ట్స్ కోటాను వివాదాల్లోకి లాగి క్రీడాకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారాలు చేస్తే క్రీడాకారుల ఆగ్రహం చవిచూడాల్సి వస్తుంది



### గుణపాఠం తప్పదు

**- అశోక్**

మెగా డీఎస్సీని 'దగా డీఎస్సీ' అని ప్రచారం చేసేవారు మా ఉద్యమ రథచక్రాల కింద నలిగిపోక తప్పదు. రాత్రీపగలూ కష్టపడి మెరిట్ సాధిస్తే రాజకీయ స్వార్థంతో దగా అని ముద్రవేస్తారా? ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని శంకిస్తే ప్రజాక్షేత్రంలో గట్టి గుణపాఠం తప్పదు. పారదర్శకంగా జరిగిన నియామకాలపై అసత్యాలు ప్రచారం చేయడం సిగ్గుచేటు. మా నిజాయితీ, కష్టానికి తప్పుడు రంగు పులిమితే ఊరుకునేది లేదు. ఉపాధ్యాయుల ఐక్యత ముందు తప్పుడు ఆరోపణలు చేసే కుట్రదారులు తలవంచాల్సిందే.

# చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుకే సాధ్యం

**- వెలిగొండతో రూపురేఖలు మారనున్న మార్కాపురం**
**- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో చరిత్ర సృష్టించాలన్నా.. గత చరిత్రను తిరగరాయాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే సాధ్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. వెనుకబడిన మార్కాపురం ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు హార్టికల్చర్ హబ్‌లో చేర్చడం, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించే స్థాయికి తీసుకురావడం చంద్రబాబు నాయుడు నాయకత్వం లోనే సాధ్యమైందని పేర్కొన్నారు.

మార్కాపురం జిల్లా ప్రజలు మూడు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారం కానుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరగనుందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజలకు ఇది ఒక చారిత్రక ఘట్టమని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**ప్రతిపక్షంలో ఉండగానే నికర జలాల కోసం పోరాటం**

వెలిగొండ ప్రాజెక్టుకు నికర జలాలు సాధించేందుకు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రాంతీయ ప్రజల ప్రయోజనాల కోసం అప్పట్లో చేసిన పోరాటం ఫలించిందని అన్నారు.



వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్వహణను సైతం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ కాలంలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిందని, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ, గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు దెబ్బతిన్నాయని ఆరోపించారు. ప్రాజెక్టుల నిర్వహణపై నిర్లక్ష్యం వహించిన వైసీపీ నేతలకు వెలిగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.

**కరువు ప్రాంతాల్లోకి నీరు.. కొత్త చరిత్ర**

కొండలను బద్దలు కొట్టి కరువు ప్రాంతాల్లో నీరు పారించిన చరిత్ర చంద్రబాబుదేనని మంత్రి పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తవడంతో మార్కాపురం ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల సాకారం అవుతున్న వేళ.. వెలిగొండ ప్రారంభోత్సవం చరిత్రలో నిలిచిపోయే ఘట్టంగా మారనుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.

# సెప్టెంబర్ 9న ఎన్ఆర్ఐ టీడీపీ కేంద్ర కమిటీ ప్రమాణ స్వీకారం

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా వెల్లడి**

అమరావతి (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ టీడీపీ కేంద్ర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సెప్టెంబర్ 9న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఘనంగా జరగనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. నూతన ఎన్ఆర్ఐ టీడీపీ కేంద్ర కమిటీ సభ్యులతో పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఎన్ఆర్ఐ టీడీపీ నూతన అధ్యక్షులుగా పిల్ గురురాజాతో సహా మొత్తం 44 మందితో నూతన కార్యవర్గం ఏర్పాటుకానుంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొననున్నారు. సెప్టెంబర్ 9న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయడమే నూతన కేంద్ర కమిటీ ప్రధాన లక్ష్యం. వివిధ దేశాల్లో ఉన్న తెలుగువారిని పార్టీతో మరింత అనుసంధానం చేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఎన్ఆర్ఐ టీడీపీ మరింత చురుకైన పాత్ర పోషించనుంది. టీడీపీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐ టీడీపీ కీలకంగా పనిచేసే లక్ష్యంతో నూతన కేంద్ర కమిటీ ఏర్పాటుకానుందని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

# వైసీపీ హయాంలో హిందూ మతంపై తీవ్రదాడి

- **తిరుమల శ్రీవారి ఆస్తులనూ వదల్లేదు**
- **కులాలు, మతాలతో రాజకీయం వైసీపీ నైజం**
- **మత మార్పిడులకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ**
- **వైసీపీ పాలనలో మత మార్పిడులు జరిగాయని ఆ పార్టీ నాయకులే ఒప్పుకుంటున్నారు**
- **నాడు హిందూ ఆలయాలపై జరిగిన దాడులు మరిచి నేడు మల్లాది విష్ణు పిచ్చి మాటలు**
- **ఎమ్మెల్యే బొండా ఉమా ధ్వజం**



అమరావతి (చైతన్యరథం): కులాన్ని, మతాన్ని స్వార్థ రాజకీయాలకు వాడుకోవటం వైసీపీ డీఎన్ఏలోనే ఉందని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకరకంగా మాట్లాడుతూ.. అధికారం పోయిన తర్వాత మరో రకంగా మాట్లాడటం వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక వీడియో సందేశం విడుదల చేశారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు చేయాల్సిన పాపాలన్నీ చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేడు మాట్లాడే మాటలు వింటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని విమర్శించారు. 2019-24 మధ్య కాలంలో మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున మత మార్పిడులు జరిగాయని ఆ నాడు వైసీపీలో నెంబర్ 2గా ఉన్న విజయ సాయి రెడ్డే ఇవాళ బహిరంగంగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు హిందూ మతంపై కుట్రలు చేసి నేడు కూటమి ప్రభుత్వం బురద జల్లాలని చూస్తోందని మండిపడ్డారు.

కులాన్ని, మతాన్ని తన స్వార్థం కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొదటినుంచీ అలవాటే. 2019 - 24 మధ్య కాలంలో మత మార్పిడుల్ని ప్రోత్సహించాం.. అధికారికంగానే ఇదంతా చేశామని విజయ సాయి రెడ్డి బహిరంగంగానే చెప్పారు. మాజీ మంత్రి జోగి రమేష్ కోడలు మేఘన తనకు జరిగిన అన్యాయం గురించి ఇవాళ కోర్టు మెట్లు ఎక్కింది. మతం మారాలంటూ అత్తవారింట్లో తనను ఏ విధంగా బలవంతం చేశారో వివరించిందని ఎమ్మెల్యే బొండా తెలిపారు.

హిందూ దేవాలయాలు, మత సంప్రదాయాలు గురించి మాట్లాడుతున్న వైసీపీ నేత మల్లాది విష్ణు ఆనాడు వైసీపీ హయంలో జరిగిన దేవాలయాలు ధ్వంసం గురించి ప్రశ్నించాలి. రామతీర్థంలో రాముడి తల నరికారు, రథాలు తగులబెట్టారు, అంతర్వేది రథాన్ని నాశనం చేశారు, దుర్గమ్మ అమ్మవారి వెండి సింహాలను దొంగిలించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలను అపవిత్రం చేశారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. కల్తీ నెయ్యిలో కోట్లు కొట్టేసి వైసీపీ నాయకులు జైలుకు సైతం పోయారు. హుండీలు దొంగతనం చేశారు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులు కొట్టేశారు. హిందూ ధర్మాన్ని, హిందూ మతాన్ని ఇన్ని రకాలుగా నాశనం చేసి, ఇవాళ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు బురద జల్లుతున్నారు. కులాల మధ, మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం వైసీపీ నాయకులకే సాధ్యం. అన్నీ మతాలు, కులాలను సమానంగా చూస్తూ అందరికీ సమానమైన పాలన అందించడం కూటమి ప్రభుత్వం ధ్యేయం. వైసీపీ నాయకుల కుట్రలు, కుతంత్రాలను సొంత పార్టీ నాయకులే బయటపెడుతున్నారని ఎమ్మెల్యే ఉమా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# అపర భగీరథుడు చంద్రబాబు జలసంకల్పం

- **వెలిగొండ జలాలతో పశ్చిమ ప్రకాశం ప్రజల చిరకాల స్వప్నం సాకారం**
- **కాటన్ దొరను మరిపిస్తున్న చంద్రబాబు**
- **టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఏపీటీడీసీ చైర్మన్ డా. నూకసాని బాలాజీ**

మార్కాపురం (చైతన్యరథం): చరిత్రలో భగీరథుడు గంగను భువికి తీసుకొచ్చి ప్రజల దాహార్తిని తీర్చిన మహనీయుడిగా నిలిచారు... బ్రిటిష్ పాలనలో సర్ ఆర్థర్ కాటన్ గోదావరి నదిపై ఆనకట్ట నిర్మించి ఆంధ్ర ప్రజల జీవితాల్లో జలవిప్లవానికి నాంది పలికారు.. అదే విధంగా ఆధునిక ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమ ప్రకాశం ప్రజల మూడు దశాబ్దాల చిరకాల స్వప్నమైన వెలిగొండ ప్రాజెక్టును సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధునిక అపర భగీరథుడిగా చరిత్రలో నిలిచిపోతారని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ పేర్కొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించి ప్రాజెక్టు పనులు, నీటి ప్రవాహం, గేట్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం ఆదివారం డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ, 30 ఏళ్లుగా పశ్చిమ ప్రకాశం ప్రజలు ఎదురుచూస్తున్న మహత్తరమైన కల సాకారం అవుతున్న చారిత్రాత్మక దృశ్యాన్ని ప్రత్యక్షంగా చూడటం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.



ప్రాజెక్టు వద్దకు తరలివచ్చిన ప్రజల్లో కనిపించిన భావోద్వేగం తనను ఎంతో కదిలించిందని తెలిపారు. చంద్రబాబు నాయుడు మా కలను నెరవేర్చారు.. మా కష్టాలను తీర్చబోతున్నారు.. మా పొలాలకు సాగునీరు, మా ఇళ్లకు తాగునీరు అందించి మా జీవితాల్లో వెలుగులు నింపబోతున్నారు.. అంటూ ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆనందం వెలిగొండ ప్రాజెక్టుపై వారికి ఉన్న ఆశలు, ఆకాంక్షలకు అద్దం పడుతోందన్నారు

**30 ఏళ్ల నిరీక్షణకు తెర**

1996 మార్చి 5న వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగినప్పటి నుంచి మూడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం ప్రజలు ఈ ప్రాజెక్టు కోసం ఎదురుచూస్తున్నారు. అనేక ప్రభుత్వాలు మారినా ప్రాజెక్టు పూర్తికి ఎదురైన అవరోధాలు తొలగలేదని బాలాజీ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు నిర్వాసితుల పునరావాసం, ఆర్అండ్ఆర్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీల కోసం సుమారు రూ.955 కోట్లను విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని బాలాజీ పేర్కొన్నారు.

**పశ్చిమ ప్రకాశం ప్రజలకు వరప్రదాయిని**

వెలిగొండ ప్రాజెక్టు పూర్తితో పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని సుమారు 30 మండలాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందుబాటులోకి రానుందని బాలాజీ తెలిపారు. సుమారు 23 లక్షల మంది ప్రజలకు తాగునీటి భరోసా కలగనుంది. సుమారు 4.47 లక్షల ఎకరాలకు సాగునీటి ప్రయోజనం చేకూరనుంది. గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి, దర్శి, తదితర పశ్చిమ ప్రకాశం ప్రాంతాలకు వెలిగొండ జలాలు వరప్రదాయినిగా మారనున్నాయి. సాగునీటి లభ్యతతో రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో పాటు వ్యవసాయ ఆధారిత ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తాగునీటి సమస్య పరిష్కారంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడనున్నాయి. భవిష్యత్తులో ఈ జలప్రయోజనాలు నెల్లూరు, కడప జిల్లాల ప్రాంతాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని బాలాజీ తెలిపారు.

**ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న చంద్రబాబు**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, ప్రాజెక్టును పూర్తి చేసి నీటిని విడుదల చేసే స్థాయికి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని బాలాజీ అన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారు. గత ప్రభుత్వం మిగిల్చిన ఆర్థిక భారాన్ని అధిగమిస్తూ వెలిగొండ వంటి భారీ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, పునరావాస ప్రక్రియను ముందుకు తీసుకెళ్లారు. ప్రాజెక్టు పూర్తికి ఉన్న ప్రధాన అవరోధాలను తొలగించి నీటి విడుదలకు మార్గం సుగమం చేశారు.

**కాటన్ దొరను మరిపించే జలసంకల్పం**

కాటన్ దొర ఆంధ్రప్రదేశ్ జలచరిత్రలో ఎంత గొప్ప ముద్ర వేశారో, వెలిగొండ ద్వారా చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రకాశం ప్రజల జీవితాల్లో అంతే శాశ్వతమైన ముద్ర వేయబోతున్నారు. కాటన్ దొరను మరిపించే జలసంకల్పంతో, పురాణాల్లోని భగీరథుడిని తలపించే పట్టుదలతో పశ్చిమ ప్రకాశం ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తున్న చంద్రబాబు ఆధునిక అపర భగీరథుడిగా చరిత్రలో నిలిచిపోతారని డా. నూకసాని బాలాజీ అన్నారు.

# కరువు నేల కడగండ్లు తుడిచే 'వెలిగొండ' సిద్ధం






- నలుగురు ముఖ్యమంత్రులు ప్రాజెక్టు కోసం ఖర్చు చేసింది రూ.4 వేల కోట్లు
- సీఎం చంద్రబాబు ఒక్కరే ఖర్చు చేస్తోంది రూ.6 వేల కోట్లు
- రూ.10 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.800 కోట్లు ఖర్చు చేసి క్రెడిట్ చోరీ చేస్తున్న జగన్ రెడ్డి..
- చుక్క నీరు పారించకుండా, నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా జాతికి అంకితం అంటూ మోసం
- శంకుస్థాపన.. ప్రారంభోత్సవం రెండూ చంద్రబాబు చేతుల మీదుగానే
- ఇదీ దేవుడి స్క్రిప్ట్ అంటే...నిజంగా జాతికి అంకితం చేయడమంటే

దార్శనికత కలిగిన ఒక నాయకుడు సమర్థవంతంగా సుపరిపాలన సాగిస్తున్న సమయంలో గలగల గోదారి పరుగులెడుతుంటే... బిరా బిరా కృష్ణమ్మ ఉరకలేస్తోంది. దశాబ్దాలుగా వర్షాలు లేక బీడుబారిన భూముల్లో నీరు పారించాలనే దూరదృష్టితో 1996 మార్చి 5న సీఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి... 30 ఏళ్ల తర్వాత ఆ ప్రాజెక్టును తన చేతుల మీదుగానే ప్రారంభిస్తున్నారు. గురజాడ అన్నట్టు ఒట్టి మాటలు కాకుంగా గట్టి మేలును తలపెట్టి ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక సువర్ణాధ్యాయాన్ని చంద్రబాబు లిఖించారు. సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోయి ఇతర ప్రాంతాలకు వసల వెళ్లి బతికీడుస్తున్న రైతన్నలకు కొండంత భరోసా కల్పించారు. నిర్వాసితులకు పునరావాసం కల్పించి, 40 రోజుల్లోనే రూ.903 కోట్లు పరిహారం అందజేశారు. దాదాపు 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మంది ప్రజలకు తాగునీటి కష్టాలను తీర్చబోతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారు. వెలిగొండ ప్రాజెక్టు కేవలం ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల రైతులు, ప్రజలకే కాకుండా దక్షిణాంధ్ర ప్రాంతానికి ఒక పోలవరంలా మారబోతోంది.

## పనులు చేయకుండా జాతికి అంకితం

2019 -24 మధ్య అధ్వాన్న పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి సాగునీటి రంగాన్ని విధ్వంసం చేశాడు. జీఓ 365 తెచ్చి రాష్ట్రంలో 198 సాగునీటి ప్రాజెక్టుల పనులు రద్దు చేశాడు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం, వెలిగొండ, హంద్రీనీవా, ఇతర ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేశాడు. దాదాపు రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం రూ.30 వేల కోట్లు కూడా సాగునీటి రంగానికి ఖర్చు చేయలేదు. పోలవరం పనులు 17 నెలల పాటు నిలిపివేసి ప్రాజెక్టును వరదల్లో ముంచేశాడు. వెలిగొండ ప్రాజెక్టును 2019 డిసెంబర్‌లో మంత్రులు అనిల్ కుమార్, ఇతరులు పరిశీలించి 2022 ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.3,400కోట్లు ఖర్చు చేస్తే చాలని, దశలవారిగా నిధులు విడుదల చేసి పూర్తి చేస్తామన్నారు.

**కరెంట్ అనాలిసిస్**

తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

- ప్రవీణ్ బోయ, అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

మరోసారి 2021 అక్టోబర్ 7న ఒంగోలులో మాట్లాడుతూ ఆగస్టు 2022 నాటికి పూర్తి చేస్తామని సీఎం హోదాలో జగన్ ప్రకటించారు. 2022 ఆగస్టు 23న చీమకుర్తిలో సీఎం హోదాలో జగన్ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ నాటికి పూర్తవుతుందని సెలవిచ్చారు. టన్నెల్స్ పూర్తయ్యాయి. సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో నీళ్లు ఇస్తామని 2023 ఏప్రిల్ 12న మార్కాపురంలో జగన్ ప్రకటించారు. అక్టోబర్ లో పూర్తి చేసి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నామని 2023 సెప్టెంబర్ 20న నంద్యాల జిల్లా లక్షవరంలో జగన్ పేర్కొన్నారు. 2022 పోయింది, 2023 పోయింది, 2024 మార్చి 7 వ తేదీ సరిగ్గా ఎన్నికలకు నెల రోజుల ముందు టన్నెల్స్ అసంపూర్తిగా ఉన్న సమయంలోనే దేవుడి స్క్రిప్ట్.. నాన్న ప్రారంభించాడు, నేను పూర్తి చేశానంటూ వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నామంటూ రాష్ట్ర ప్రజలను జగన్ రెడ్డి నయవంచన చేశారు.

## చేయని పనులు చేసినట్టు తప్పుడు ప్రచారం..


1996లో చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తే... వైఎస్ఆర్ శంకుస్థాపన చేసినట్టు గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోంది. 2008 ఆగస్టులో మొదటి టన్నెల్, 2009 సెప్టెంబర్‌లో రెండో టన్నెల్ పనులు ప్రారంభమయ్యాయి. అప్పటికే వైఎస్ఆర్ మరణించారు. అయినా కూడా గొడ్డలి పార్టీ 75శాతం పనులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసినట్టు గొడ్డలి పార్టీ, సాక్షి పత్రిక బాకా ఊదుతున్నాయి. 2017 నవంబర్ 20న వెలిగొండ ప్రాజెక్టు అంచనాల వ్యయం రూ.5,150కోట్ల నుంచి రూ.7,784కోట్లకు పెంచి చంద్రబాబు దోచుకునేందుకు సిద్ధమయ్యారంటూ సాక్షిలో తప్పుడు కథనం ప్రచురించారు. తీరా 2019 నవంబర్ 20న వెలిగొండకు ఇప్పటివరకు రూ.5,107 కోట్లు ఖర్చు చేశారు.. మరో రూ.3,480 కోట్లు వ్యయం చేయాలని పెద్ద కథనం ప్రచురించారు. అంటే చంద్రబాబు పెంచిన అంచనాల వ్యయం దోచుకునేందుకు కాదు ప్రాజెక్టును శరవేగంగా పూర్తిచేసేందుకే అనేది స్పష్టంగా అర్థమవుతోంది. లేని, చేయని అవినీతిని చేసినట్టు, ఉన్నట్టు చూపించి అధికారంలోకి వచ్చి తీరా చంద్రబాబు అంచనాల వ్యయంతోనే ప్రాజెక్టును పూర్తి చేస్తామని జగన్ ప్రకటించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

## ఐదేళ్ల పాలనలో రూ.3,400 కోట్లు ఖర్చు చేయలేకపోయిన జగన్


పెద్ద పెద్ద హామీలతో అధికారం చేపట్టిన జగన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాజెక్టులను రద్దు చేశాడు. రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ లో కేవలం రూ.30 వేల కోట్లు కూడా సాగునీటి రంగానికి ఖర్చు చేయలేదు. పైగా రూ.18 వేల కోట్లు బకాయిలు పెట్టి వెళ్లాడు. వెలిగొండ ప్రాజెక్టుకు తన ఐదేళ్ల పాలనలో రూ.3,400 కోట్లు ఖర్చు చేసేందుకు జగన్ రెడ్డికి మనసు రాలేదు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది చనిపోయినా, పింఛా, శ్రీశైలం, తుంగభద్ర, ఎర్రకాలువ, పులిచింతల ప్రాజెక్టుల గేట్లు తెగిపోయినా పట్టించుకోలేదు. పోలవరం పనులు నిలిపివేసి, డయాఫ్రంవాల్ ధ్వంసం అయినా స్పందించలేదు. ఇలా తన ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన జగన్మోహన్ రెడ్డి నేడు చంద్రబాబు రెండేళ్లలో రూ.2,250 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేస్తోంటే నా క్రిడిట్ చోరీ చేస్తున్నారంటూ గగ్గోలు పెట్టడం దివాళాకోరు రాజకీయాలకు పరాకాష్టగా నిలుస్తోంది.

## నలుగురు ముఖ్యమంత్రులకు సాధ్యం కానిది చేసి చూపించిన చంద్రన్న

30 ఏళ్ల పాలనలో దాదాపు నలుగురు ముఖ్యమంత్రులు కలిసి చేసిన ఖర్చు కంటే అధికంగా చంద్రబాబు పాలనలో వెలిగొండ ప్రాజెక్టు కోసం ఖర్చు చేస్తున్నారు. నలుగురు ముఖ్యమంత్రులు కలిసి రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తే... కేవలం చంద్రబాబు ప్రభుత్వం రూ.6 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. 7,555 మంది నిర్వాసితులకు రికార్డ్ టైంలో 40 రోజుల్లోనే రూ.903 కోట్లు విడుదల చేసి రూ.768 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు లైనింగ్, బెంచింగ్, ప్యాచింగ్ పనులను పూర్తి చేశారు. టన్నెల్ లో ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) తొలగించి సాగునీరు పారే విధంగా చర్యలు తీసుకున్నారు. తొలి దశలో 1.19 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే మహోన్నత కార్యక్రమాన్ని సోమవారం ఆవిష్కరించనున్నారు.


హెడ్ రెగ్యులేటర్‌లో 4300 క్యూబిక్ మీటర్ల పని ఉన్నా జాతికి అంకితం అంటూ నాటకం. కూటమి ప్రభుత్వంలో ఆ పనులు పూర్తి




టన్నెల్ 2లో 4924 మీటర్ల బెంచింగ్ పనులు చేయకుండా జాతికి అంకితం చేసిన జగన్... కూటమి ప్రభుత్వంలో పూర్తి




టన్నెల్ 2 లో 7 వేల మీటర్ల లైనింగ్ పనులను చేయకుండా జాతికి అంకితం చేసిన జగన్ రెడ్డి... కూటమి ప్రభుత్వంలో పూర్తి

కాలువ హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తి చేయకుండా జాతికి అంకితం చేసిన జగన్... కూటమి ప్రభుత్వంలో పూర్తి

చైతన్యరథం

2 ఏళ్ల నమ్మకం
అభివృద్ధి, సంక్షేమం

రాజధాని అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కాదు. అది రాష్ట్ర ఆర్థిక శక్తికి కేంద్రబిందువు. పెట్టుబడులకు ద్వారం. విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి, సాంకేతికత, పరిపాలన, సంస్కృతిని ఒకే వేదికపై సమన్వయం చేసే అభివృద్ధి చిహ్నం. అందుకే అమరావతి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును తీర్చిదిద్దే మహా ప్రణాళికగా రూపుదిద్దుకుంది.





## అమరావతి పునర్నిర్మాణం...

# స్వర్ణాంధ్రకు శాశ్వత పునాది

ఒక దశలో అమరావతి నిర్మాణం నిలిచిపోయింది. వేలాది మంది రైతులు భూములు ఇచ్చి ఎదురు చూశారు. నిర్మాణాలు ఆగిపోయాయి. పెట్టుబడిదారుల్లో అనిశ్చితి నెలకొంది. అయితే 2024లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత పరిస్థితి మారింది. నిలిచిపోయిన పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. రాజధాని నిర్మాణానికి వేగం వచ్చింది. రైతుల్లో నమ్మకం పెరిగింది. అమరావతి అభివృద్ధిపై ప్రపంచ స్థాయిలో మళ్లీ విశ్వాసం ఏర్పడింది.

### ప్రపంచం మరోసారి అమరావతిని నమ్మింది

అమరావతి సమగ్ర అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నుంచి 800 మిలియన్ డాలర్లు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి 788.8 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం లభించడం రాజధాని నిర్మాణంపై అంతర్జాతీయ విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అధికారికంగా అమల్లోకి రావడంతో తొలి విడత నిధులు విడుదలయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా నిలిచిపోయిన మౌలికవసతుల పనులకు మళ్లీ ఊపిరి వచ్చింది. ఇది కేవలం ఆర్థిక సహాయం కాదు. అమరావతి భవిష్యత్తుపై అంతర్జాతీయ సంస్థలు వ్యక్తం చేసిన నమ్మకానికి బలమైన సంకేతం.

### ప్రపంచ స్థాయి ఐకానిక్ రాజధాని




అమరావతి ప్రభుత్వ భవనాలకు ప్రపంచ ప్రసిద్ధ నిర్మాణ సంస్థ ఫాస్టర్ అండ్ పార్ట్‌నర్స్ రూపకల్పన చేస్తోంది. నేలపాడు జస్టిస్ సిటీలోని హైకోర్టు బౌద్ధ స్థూప స్ఫూర్తితో రూపొందుతోంది. సుమారు 16.85 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మితమవుతున్న ఈ సముదాయం న్యాయ వ్యవస్థకు ప్రత్యేక గుర్తింపుగా నిలవనుంది. శాసనసభ భవనం లిల్లీ పువ్వు ఆకృతిలో, సుమారు 11.67 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటోంది. సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాలు ఐదు ఆధునిక ఆకాశ హర్మ్యాలుగా నిర్మితమవుతున్నాయి. సుమారు 68.88 లక్షల చదరపు అడుగుల నిర్మాణ విస్తీర్ణంతో రూపొందుతున్న ఈ సముదాయం భవిష్యత్ పరిపాలనకు ఆధునిక చిరునామాగా నిలవనుంది.

### 35 ప్రధాన ప్రాజెక్టులతో నిర్మాణ వేగం

అమరావతి అభివృద్ధిని విడివిడిగా కాకుండా సమగ్ర నగర నిర్మాణంగా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. ట్రంక్ మౌలిక వసతులు, ప్రభుత్వ భవనాలు, భూసమీకరణ ప్రాంతాల అభివృద్ధి, నివాస సముదాయాలు, ప్రజా సేవల నిర్మాణం కలిపి 35 ప్రధాన ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల కోసం గతంలో నిలిచిపోయిన 4,026 నివాసాల నిర్మాణం కూడా తిరిగి కొనసాగుతోంది. మంత్రులు, అఖిల భారత సర్వీసు అధికారులు, గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి ఆధునిక నివాస వసతులు కల్పించేలా ఈ సముదాయాలు రూపుదిద్దుకుంటున్నాయి.

### రోడ్ల నుంచి భూగర్భ మౌలికవసతుల వరకు



ఏ నగరానికైనా రహదారులే జీవనాడి. అమరావతిలో సుమారు 350 కిలోమీటర్ల ప్రధాన రహదారులు, 1,500 కిలోమీటర్ల అంతర్గత లేఅవుట్ రోడ్లు నిర్మాణంలో ఉన్నాయి. సీడ్ యాక్సెస్ రోడ్, 45 నుంచి 60 మీటర్ల వెడల్పుతో రూపొందుతున్న గ్రిడ్ రోడ్లు భవిష్యత్ రవాణా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్నాయి. అమరావతి ప్రత్యేకత భూమి పైన కనిపించే నిర్మాణాల్లోనే కాదు... భూమి కింద ఏర్పడుతున్న మౌలికవసతుల్లోనూ ఉంది. విద్యుత్, తాగునీరు, మురుగునీరు, ఫైబర్ కమ్యూనికేషన్ వంటి సేవలను సమగ్ర భూగర్భ డక్ట్ వ్యవస్థ ద్వారా అందించేలా ప్రణాళిక రూపొందించారు. భవిష్యత్తులో రోడ్లను పదేపదే తవ్వాల్సిన అవసరం లేకుండా అన్ని సేవలను ముందుగానే ఏర్పాటు చేస్తున్నారు.

### రైతుల త్యాగానికి అభివృద్ధి రూపంలో గౌరవం

అమరావతి నిర్మాణానికి పునాది వేసింది రైతుల విశ్వాసం. రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన రిటర్నబుల్ ప్లాట్లు అందించాలన్న హామీని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో 13 భూసమీకరణ మండలాల్లో రైతులకు కేటాయించిన ప్లాట్లను ప్రపంచ స్థాయి మౌలికవసతులతో అభివృద్ధి చేస్తున్నారు. 12, 18, 24 మీటర్ల వెడల్పు గల అంతర్గత రహదారులు, తాగునీరు, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, విద్యుత్, స్మార్ట్ వీధి దీపాలు, ఉద్యాన వనాలు, గ్రీన్ బెల్ట్‌తో ఈ ప్రాంతాలను విలువైన ఆస్తులుగా తీర్చిదిద్దుతున్నారు.

### విద్య, వైద్యం, వ్యాపారానికి కొత్త కేంద్రం

అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా జ్ఞాన, వైద్య, ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్, బాసిల్ వుడ్, సెయింట్ మేరీస్, ఇండస్ ఇంటర్నేషనల్ వంటి విద్యాసంస్థలు తమ ప్రాంగణాలను ఏర్పాటు చేస్తున్నాయి. చిన్మయ విద్యాలయం, డీఏవీ, కేంద్రీయ విద్యాలయం వంటి సంస్థలకు స్థలాలు కేటాయించబడ్డాయి. వీఐటీ-ఏపీ, ఎస్ఆర్ఎం, అమృత విశ్వ విద్యాపీఠం వంటి ఉన్నత విద్యాసంస్థలతో పాటు బిట్స్ పిలానీ ప్రాంగణం కూడా అమరావతి విద్యా రంగానికి మరింత బలం చేకూర్చనుంది. ఆరోగ్య రంగంలో ఎయిమ్స్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి, ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య సంస్థ, రేన్‌బో పిల్లల ఆసుపత్రి, ఈఎస్ఐ ఆసుపత్రి, ఆయుష్, బయోసైన్స్ పరిశోధనా సంస్థలు రాజధాని వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నాయి. హయత్, హిల్టన్ డబుల్‌ట్రీ, వివాంటా, క్రౌన్ ప్లాజా, కోర్ట్‌యార్డ్ బై మారియట్, నోవోటెల్, గ్రీన్ పార్క్, దాసపల్లా వంటి హోటల్ ప్రాజెక్టులు అంతర్జాతీయ సమావేశాలు, వ్యాపార కార్యక్రమాలకు అవసరమైన అతిథ్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాయి.

## ఒక రాజధాని పునఃప్రారంభం కాదు.. రాష్ట్ర భవిష్యత్తు పునర్నిర్మాణం

### ఐటీ, బ్యాంకింగ్, ఆవిష్కరణలకు వేదిక

క్వాంటమ్ వ్యాలీ ద్వారా అత్యాధునిక సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలకు పునాది వేస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్, ఎస్‌బీఐ, నాబార్డ్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ వంటి జాతీయ ఆర్థిక సంస్థల కార్యకలాపాలు అమరావతిని భవిష్యత్ ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాయి.

### బ్లూ-గ్రీన్ రాజధాని..ప్రకృతితో మమేకం

అమరావతి నిర్మాణంలో మరో కీలక అంశం బ్లూ-గ్రీన్ మాస్టర్ ప్లాన్. వరద నియంత్రణ, నీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ, హరిత విస్తరణను సమగ్రంగా అనుసంధానం చేస్తున్నారు. కొండవీటి వాగు, పాల వాగుల ఆధునికీకరణతో పాటు పిచ్చికల పాలెం నుంచి వైకుంఠపురం వరకు సుమారు 7.8 కిలోమీటర్ల గ్రావిటీ కాలువ ద్వారా వరద నీటిని కృష్ణానదిలోకి మళ్లించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఉండవల్లి, వైకుంఠపురం వద్ద పంపింగ్ కేంద్రాలు అత్యవసర వరద నిర్వహణకు ఉపయోగపడనున్నాయి. నీరుకొండ, పెనుమాక, శాఖమూరు ప్రాంతాల్లో జలాశయాల అభివృద్ధి ద్వారా నీటి నిల్వ, వరద నియంత్రణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యాలను సమన్వయం చేస్తున్నారు. కృష్ణా నది నుంచి నీటిని శుద్ధి చేసి తాగునీటి సరఫరా చేసే వ్యవస్థతో పాటు వర్షపు నీరు, మురుగునీటి కాలువలను వేరు చేసే ఆధునిక విధానం అమలవుతోంది.

### శాఖమూరు...రాజధాని హరిత హృదయం


సుమారు 300 ఎకరాల్లో అభివృద్ధి చెందుతున్న శాఖమూరు సెంట్రల్ పార్క్ అమరావతికి హరిత ఊపిరితిత్తులుగా నిలవనుంది. మియావాకి పద్ధతిలో దట్టమైన వృక్ష సంపదతో మినీ అమెజాన్ తరహా అరణ్యం, సరస్సులు, జీవవైవిధ్య కేంద్రాలు, పక్షుల ఆవాసాలు, నడక మార్గాలు, సైక్లింగ్ ట్రాక్‌లు, సాంస్కృతిక ప్రాంగణాలు ఇందులో భాగం కానున్నాయి.

### క్రీడలు, సంస్కృతికి సమాన ప్రాధాన్యం

యువత ప్రతిభను వెలికితీసేందుకు పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ అకాడమీ, ఎంఎస్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో క్రికెట్ అకాడమీ వంటి ప్రాజెక్టులు అమరావతిలో రూపుదిద్దుకుంటున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల క్రీడా మౌలిక వసతులకు ఇవి బలమైన పునాది కానున్నాయి. అదే సమయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సముదాయం, రామకృష్ణ మిషన్ వంటి సంస్థలకు కేటాయింపులతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు.

### అమరావతి..ఆర్థిక భవిష్యత్తుకు చిరునామా

అమరావతి నిర్మాణం కేవలం భవనాల నిర్మాణం కాదు. ఇది పెట్టుబడులకు వేదిక. యువతకు ఉపాధి అవకాశాల కేంద్రం. విద్య, వైద్యం, ఐటీ, బ్యాంకింగ్, పర్యాటకం, హోటళ్లు, క్రీడలు, సేవారంగాలకు కొత్త అవకాశాల ద్వారం. 2024 తర్వాత నిలిచిపోయిన పనులు పునఃప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విశ్వాసం తిరిగి వచ్చింది. ప్రభుత్వ భవనాలు నిర్మాణ దశలోకి వచ్చాయి. రైతుల ప్లాట్ల అభివృద్ధి వేగం అందుకుంది. విద్యా, వైద్య, వ్యాపార రంగాల్లో కొత్త కదలిక మొదలైంది. బ్లూ-గ్రీన్ ప్రణాళికతో ప్రకృతి, నీటి భద్రతకు ప్రాధాన్యం పెరిగింది.




● **అ**మరావతి అంటే ఒక నగరం కాదు...ఒక తరానికి అవకాశం..ఇది రైతుల విశ్వాసానికి ప్రతీక. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునరుజ్జీవనానికి కేంద్రబిందువు. యువతకు ఉపాధి వేదిక. ప్రపంచ పెట్టుబడులకు ఆహ్వానం. ఆధునికతతో పాటు ప్రకృతి, సంస్కృతి, జీవన నాణ్యతను సమన్వయం చేసే భవిష్యత్ రాజధాని. అమరావతి పునర్నిర్మాణం అంటే కేవలం ఒక రాజధానిని తిరిగి నిర్మించడం కాదు... స్వర్ణాంధ్రకు శాశ్వత పునాదిని వేయడం.

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు



## కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.4.52 కోట్లు

**కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్, అచ్చెన్నాయుళ్ల చొరవ ఫలితం, ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ రామచంద్రమోహన్**



కోటబొమ్మాళి చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా కొటబొమ్మాళి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొత్తమ్మ అమ్మవారి ఆలయ సమగ్ర అభివృద్ధి పనులకు రూ.4.52 కోట్లు ఉమ్మడి నిధులు మంజూరయ్యాయి. స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుల ప్రత్యేక కృషి ఫలితంగానే దేవాదాయ శాఖ నుంచి ఈ స్థాయి నిధులు విడుదలయ్యాయి. ఇప్పటికే కొత్తమ్మ తల్లి ఉత్సవాలను రాష్ట్రస్థాయి పండుగలా చేయడంలో వీరి కృషి మరవలేనిదని ఆలయ నిర్వాహకులు చెబుతున్నారు.

**రూ.5 కోట్లతో సమగ్ర ప్రణాళిక..**

కొత్తమ్మ అమ్మవారి దేవాలయ ప్రాకార మండపం నిర్మాణం, ఇతర మరమ్మతులు, అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.5కోట్లతో అంచనాలు రూపొందించారు. ఇందులో భాగంగా స్థానిక మ్యాచింగ్ కంట్రిబ్యూషన్ కింద రూ.48 లక్షలు డిపాజిట్ చేయగా, దేవాదాయ శాఖ కామన్ గుడ్ ఫండ్ కమిటీ మిగిలిన రూ.4,52,00,000 లను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ కే. రామచంద్రమోహన్ అమరావతి నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.

**వేగంగా టెండర్లు, నాణ్యంగా పనులు..**

మంజూరైన అంచనా వివరాలకు సాంకేతిక అనుమతులు పొంది, ఈ-టెండర్ల విధానంలో పారదర్శకంగా పనులు ప్రారంభించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. నిధులు మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ ప్రాకార మండప నిర్మాణం పూర్తయితే భక్తులకు మౌలిక వసతులు మెరుగవుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## పారదర్శకత కోసమే "సర్"లో వ్యక్తిగత విచారణ

**గన్నవరం టీడీపీ పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

గన్నవరం (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్) కార్యక్రమంలో పారదర్శకత కోసమే ఓటర్ల వ్యక్తిగత హాజరు కార్యక్రమం అని గన్నవరం నియోజక వర్గం పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో 198, 199 పోలింగ్ కేంద్రాలలో పేర్లు లో తప్పులు, తల్లిదండ్రుల పేర్లు లో తప్పులు ఉన్న ఓటర్లను వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో నోటీసులు ఇచ్చిన ఓటర్లు ఈరోజు ఉదయం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్ లో ప్రత్యేక విచారణ అధికారిగా హాజరైన మండల సర్వేయర్ ఫణి కుమార్, బి.ఎల్.ఓ ల సమక్షంలో ఓటర్లు వ్యక్తిగతంగా హాజరై వారికి సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం టిడిపి పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలో "సర్" ప్రక్రియ ప్రారంభంలో 86 పోలింగ్ బూత్ లలో 65,682 మంది ఓటర్లు ఉండగా "నో మ్యాపింగ్" మరియు "ఎనామిలీస్" కు సంబంధించి 11,898 మంది ఓటర్లకు వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసులు ఇవ్వడం జరిగిందని దానిలో భాగంగా రెండోవ విడత షెడ్యూల్ లో ఈరోజు కార్యక్రమం జరుగుతుందని మండలంలో కొత్తగా ఓటర్లు, 18సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్లు నమోదు కావడానికి చనిపోయిన ఓటర్లు తొలగించడానికి "ఫామ్-7 " పేర్లలో తప్పులు, డోర్ నెంబర్ లో తప్పులు, వయస్సులో తప్పులు సరిదిద్దడానికి "ఫామ్-8" తమకు సంబంధించిన బి.ఎల్.ఓ. లకు సమర్పించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వి.ఆర్.ఓ. జి.సీమోను బి.ఎల్.ఓ. లు జె.రామకృష్ణ, మందపాటి శ్యామల, నక్కా అనుకీర్తి టిడిపి బి.ఎల్.ఎ. లు కసుకుర్తి వేణుబాబు, కనకవల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

విజయనగరం (చైతన్యరథం): శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు నివాసంలో ఏర్పాటు చేసిన విజయనగరం పార్లమెంట్ కు చెందిన ఎంపీ, ఎమ్మెల్యేల సమావేశము పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం అనంతరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు వారికి ఆత్మీయ విందును ఏర్పాటు చేసారు. పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనసభ్యులు శ్రీ కిమిడి కళావెంకటరావు, కోండ్రు మురళీమోహన్, నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్, మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పాల్గొన్నారు. సమావేశంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు అందరు సన్నద్ధంగా ఉండాలని తీర్మానించారు, తోటపల్లి రిజర్వాయరు ద్వారా దిగువ ప్రాంతాలకు వచ్చే నీటిని ప్రణాళికాబద్ధంగా వెళ్లేలా కాలువలను పూర్తి స్థాయిలో నిర్వహణ చేయవలెను. ఈ నిర్వహణ, పర్యవేక్షణకు లస్కర్లను నియమించాలని కోరుతూ తీర్మానించారు.విజయనగరం నుండి నెల్లిమర్ల, చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాల మీదుగా వెళ్లే విజయనగరం - పాలకొండ రహదారి విస్తరణ, విజయనగరం నుండి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్ళుటకు చెల్లూరు నుండి నూతన ట్రంపెట్ రహదారిని నిర్మించాలని విజయనగరం నుండి అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయమునకు వెళ్లే ప్రయాణికుల కోసం నూతన బస్సులను ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానం. మరియు విమానాశ్రయానికి వెళ్లే వాహనాలు, టాక్సీలకు పార్కింగ్ సదుపాయం, టోల్ ఫీజుల సమస్యలు పరిష్కారం కోరుకొండ సైనిక్ స్కూల్ కు 3 ఏళ్లుగా ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని కోరుతూ తీర్మానించారు.



## వెలిగొండ పండుగను విజయవంతం చేయండి

**టీడీపీ శ్రేణులకు చదలవాడ చంద్రశేఖర్ పిలుపు**

కొనకనమెట్ల (చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేయనున్న సందర్భంగా, మండలంలోని మునగపాడు పంచాయతీలోని బసవపురం, పెద్దారికట్ల గ్రామాలను సందర్శించి, ప్రజలకు అవసరమైన సదుపాయాలు ఏర్పాట్లను సమన్వయం చేయాలనిమండల తెలుగుదేశం పార్టీ నాయకులకు, క్లస్టర్ ఇంచార్జిలకు, యూనిట్ బూత్ ఇంచార్జిలకు, గ్రామ పార్టీ అధ్యక్షులకు, కార్యకర్తలకు, కూటమి అభిమానులకు టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు, అబ్జర్వర్ చదలవాడ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. 30 ఏళ్ల క్రితం వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నేడు ఆ ప్రాజెక్టును ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సూచనల మేరకు, టంగుటూరు మండల పార్టీ అధ్యక్షులు, అబ్జర్వర్ చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల స్వప్నం సాకారం కానున్న ఈ చారిత్రాత్మక ఘట్టంలో ప్రజలంతా భాగస్వాములై, వెలిగొండ జలాలకు హారతులతో స్వాగతం పలికి,వెలిగొండ ప్రాజెక్టు ద్వారా పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. వెలిగొండ జలాలకు ప్రజలంతా హారతులతో ఘన స్వాగతం పలకాలి. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో కొనకనమెట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు, మండల క్లస్టర్ ఇంచార్జిలు కుందూరు కాశిరెడ్డి పెరికే సుఖదేవ్ సొసైటీ చైర్మన్ కనకం నరసింహారావు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అంకాల రోశయ్య, నీటి సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వెలుగొండ పండుగను విజయవంతానికి నారపశెట్టి పిచ్చయ్య పిలుపు

దర్శి (చైతన్యరథం): వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజయోత్సవ సభను ఘనవిజయంగా నిర్వహించేందుకు పుల్లలచెరువు మండలంలోనీ అన్ని గ్రామల గురించి నాయకులుకు జయప్రదం చెయ్యాలని దర్శి మాజీ మునిసిపల్ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దర్శి మాజీ మునిసిపల్ ఛైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, పుల్లలచెరువు మండల కన్వీనర్ పోట్ల గోవిందు, క్లస్టర్ ఇన్‌చార్జి రెంటపల్లి సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వరరెడ్డి, నారు వెంకట రామిరెడ్డి తదితర నాయకులు ప్రతి అంశాన్ని పరిశీలించారు. ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున విజయోత్సవ సభకు తరలివచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు.



# సీఎం చంద్రబాబు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## పరిశీలించిన ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ తదితరులు

నర్సాపురం (చైతన్యరథం): వచ్చేనెల ఒకటవ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నర్సాపురం నియోజకవర్గ పర్యటనకు విచేస్తున్న సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు జరగుతున్నాయి. ఆదివారం తెలుగుదేశం నాయకులతో నిర్వహించే క్యాడర్ మీటింగ్ ప్రాంతాన్ని, ప్రజావేదిక, హెలిప్యాడ్, రూట్ మ్యాప్ తదితర ప్రాంతాలను ముఖ్యమంత్రి టూర్ కోర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ, డిఎస్పీ, ఆర్డీవో ఇతర ముఖ్య అధికారులతో కలిసి నియోజకవర్గ ఇంచార్జ్ రామరాజుతో కలిసి టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొల్లు పెద్దిరాజు, రాష్ట్ర కార్యదర్శి కొప్పాడ రవి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాబ్జి, ఏఎంసీ చైర్మన్ శ్రీమన్నారాయణ మొగల్తూరు మండల అధ్యక్షుడు నాగరాజు ఇతర నాయకులు ఉన్నారు.





# వెలుగొండ సాకారమవుతున్న వేళ..

## సన్నాహక సమావేశాల సందడి

కనిగిరి (చైతన్యరథం): వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంగా, దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల సాకారమవుతున్న చారిత్రాత్మక సందర్భంలో, కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నీటిపారుదల శాఖ మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు, కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు సుధా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ మంత్రి, మాజీ మంత్రి నియోజకవర్గ పరిశీలకులు సుధా మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా, ఎన్నో తరాలుగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల నేడు సాకారమవుతున్న చారిత్రాత్మక ఘట్టం అని పేర్కొన్నారు. ఈ మహత్తర ప్రాజెక్టు పూర్తికావడం వెనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన నిరంతర కృషి, పట్టుదల, దూరదృష్టిని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరువు కాటకాలతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న కనిగిరి నియోజకవర్గంతో పాటు ప్రకాశం జిల్లాలోని ప్రజలకు సాగు, తాగునీటి పరంగా అపారమైన ప్రయోజనం చేకూరనుందన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ప్రజలకు వివరించారు. అలాగే, వెలిగొండ ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములు, ఆస్తులను త్యాగం చేసి పునరావాసానికి వెళ్లిన నిర్వాసితుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు. వారి త్యాగాల ఫలితంగానే ఈ మహత్తర ప్రాజెక్టు ప్రజలకు అందుబాటులోకి వస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాయకుడే, అనేక అడ్డంకులను అధిగమిస్తూ దశాబ్దాల కలను సాకారం చేసి ప్రారంభోత్సవం చేసే స్థాయికి తీసుకువచ్చిన దార్శనిక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. సోమవారం వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ప్రజల పండుగగా భావించి, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ మంత్రి, దేవినేని ఉమా మహేశ్వరరావు నియోజకవర్గ పరిశీలకులు సుధా ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ముమ్మరంగా 'ఇంటింటకీ తెలుగుదేశం'

## పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న



విజయవాడ పశ్చిమ (చైతన్యరథం): నియోజకవర్గం 38వ డివిజన్ కుమ్మరపాలెం సెంటర్ ఏరియాలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుద్ధా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న గారు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్య శాఖ మాత్యులు నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. 38వ డివిజన్‌లోని స్థానిక సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు సురభి బాలు,పితాని పద్మ, కె శివ, ఈగల సాంబా, సత్యం, ఎం యూసబ్, రంగా దుర్గా,జాహిద్, చెంచయ్య,ఎం జాహిర్,షా చలపతి, సాంబా, తదితరులు పాల్గొన్నారు.



# ఉనికి కోసమే ఎంపీ వేమిరెడ్డిపై మాజీ మంత్రి అనిల్ విమర్శలు

## నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్

నెల్లూరు (చైతన్యరథం): నమ్మిన నాయకులను, కార్యకర్తలను గాలికి వదిలేసిన మాజీమంత్రి అనిల్.. వేమిరెడ్డిపై ఆరోపణలు చేయడం విడ్డూరమని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ విమర్శించారు, ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. రెండేళ్ల 4 నెలలుగా రాష్ట్రం నుండి పరారై పార్టీని పట్టించుకోకుండా కాలం గడపేసిన ఘనుడు అనిల్ తన నైజాన్ని చాటుకున్నారన్నారు. అధికారంలో సంపాదించిన కోట్లతో ఇతర రాష్ట్రాల్లో కాపురం పెట్టారని ఎద్దేవా చేశారు. చిన్నప్పుడు చదువుకున్న ఆల్చిగాడు కథలా అనిల్ అప్పుడప్పుడు వచ్చిపోతున్నాడన్నారు. క్వార్ట్జ్, తెల్లరాయి, వేమిరెడ్డి గురించి మాట్లాడటం తప్ప అనిల్ ఏమీ చేయడం లేదన్నారు. నియోజకవర్గం లేక, రాత్రులు నిద్రపట్టక పిచ్చిపట్టి అనిల్ ప్రెస్ మీట్లు పెడుతున్నారన్నారు. వైసీపీ నేతలు వైఎస్సార్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కనీసం పిలవకపోవడమే అనిల్ దౌర్భాగ్యమని పేర్కొన్నారు. ప్రజల్లో నాయకుడిగా ఉనికి కాపాడుకోవాలనే ఆరాటంతోనే అనిల్ వ్యక్తిగత విమర్శలు చేస్తున్నాడన్నారు. నెల్లూరు, రాష్ట్ర రాజకీయాల్లో వేమిరెడ్డి స్థాయి ఎక్కడ అనిల్ స్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. రాజకీయాల్లోకి రాకముందే సొంత డబ్బుతో వేమిరెడ్డి అనేక ధార్మిక, సంక్షేమ సేవలు చేశారన్నారు. అధికారంతో కోట్లు సంపాదించి, సీటు పోగానే రాష్ట్రం వదిలిన అనిల్ స్థాయి ప్రజలకు తెలిసిపోయిందన్నారు. 2 ఫేజ్‌లలో 1,000 కోట్లతో పెట్టాలనుకున్న క్వార్ట్జ్ వ్యాపారం నుంచి వేమిరెడ్డి ఏడాది క్రితమే తప్పుకున్నారని గుర్తు చేశారు. అనవసర ఆరోపణల దృష్ట్యా క్వార్ట్జ్ వ్యాపారం నుంచి వైదొలుగుతున్నట్లు వేమిరెడ్డి గతంలోనే చెప్పారన్నారు. అయ్యప్ప మాల వేసి అవినీతి చేయలేదు అన్న అనిల్‌ను ఆ అయ్యప్ప స్వామే చూసుకున్నాడన్నారన్నారు. వేమిరెడ్డి టన్నుకు 8 వేల నుండి 15 వేలు వసూళ్ళు చేస్తున్నారని ఒక్క మైన్ ఓనర్ చేత చెప్పించినా తాను దేనికైనా సిద్ధమన్నారు. రాజకీయ పుట్టుక నుంచి నేటి వరకు అనిల్ చరిత్ర తనకు తెలుసన్నారు. మాట్లాడితే సంస్కారం అడ్డొస్తోందన్నారు. జగన్ దగ్గరకు వెళ్లి వెంకటగిరి, రాపూరు సీట్లు అడిగినా పంపించేశారని అందరికీ తెలుసన్నారు. పోటీ చేస్తానో లేదో, రాజకీయంలో లేకపోయినా పర్వాలేదని అనిల్ స్వయంగా చెప్పుకోవడం ప్రస్తుతం అనిల్ పరిస్థితి ఏమిటో అర్థమవుతోందన్నారు. వేమిరెడ్డి పేరు ఉచ్ఛరించే అర్హత అనిల్‌కు లేదన్నారు. అహంకారంతో కేర్ ఆఫ్ అడ్రస్ లేకుండా పోయాడన్నారు. సైదాపురం మైన్ ఓనర్లు వచ్చి కలవడానికి అనిల్ ఎవరు? అధికారా? మాజీ ఎమ్మెల్యేనా? అని నిలదీశారు. వేమిరెడ్డిపై మాట్లాడి హీరో అవుదామనుకుంటున్న అనిల్.. ఇప్పటికే జీరో అయ్యాడని ఎద్దేవా చేశారు. అనిల్ కుమార్ భవిష్యత్తు ఏంటో కాలమే నిర్ణయిస్తుందన్నారు. భగవంతుడు అన్నీ చూస్తున్నాడని రూప్‌కుమార్ పేర్కొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా చిలకలూరిపేట అభివృద్ధి

## మాజీమంత్రి, పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రానికే తలమానికంగా నిలిచేలా చిలకలూరిపేటను అభివృద్ధి చేస్తామని, కూటమి ప్రభుత్వ సహకారంతో రెండేళ్లలోనే పట్టణాన్నిప్రగతి బాట పట్టించామని, గత పాలకుల నిర్లక్ష్యంతో కనీస మౌలిక వసతులకు దూరమై ఐదేళ్లు అష్టకష్టాలు పడిన ప్రజలకు అన్నివిధాలా అండగా నిలిచామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో ఇంటింటికీ తెలుగుదేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 9, 10, 11, 17 వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.95 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, డ్రైన్లతో పాటు ఇతర నిర్మాణ పనులకు ప్రత్తిపాటి భూమిపూజ చేశారు. అనంతరం రెండేళ్ల ప్రభుత్వ విజయాలు. సంక్షేమ పథకాల సమాచార కరపత్రాలను స్వయంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందించి, వారిని ఉద్దేశించి మాట్లాడారు.

పట్టణాభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజీలేకుండా సహకరిస్తోందని, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధుల్ని అడిగిన వెంటనే అందిస్తోందని ప్రత్తిపాటి తెలిపారు. ఇప్పటికే తాగునీటి వ్యవస్థను మెరుగుపరిచామని, రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాల సమస్యలకు చెక్ పెట్టామని ఆయన చెప్పారు. శ్మశానాల అభివృద్ధి, పార్కుల ఆధునికీకరణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ప్రభుత్వానికి నిధుల కొరత ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ సహకారం, హడ్కో నిధులు, పీపీపీ విధానంతో పట్టణాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందన్నారు. స్వచ్ఛత, శుభ్రతలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతానికి ప్రజలు కూడా సహకరించాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. వ్యర్థాల నిర్వహణను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని, చెత్త నుంచే సంపద సృష్టించే ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కూటమి విజయంతో ప్రజలకు మరింత మేలు జరుగుతుందని, పట్టణ ప్రజలు కూటమి పార్టీల అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రత్తిపాటి కోరారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు సహా ప్రతి వర్గానికి ప్రజా ప్రభుత్వం ఎనలేని లబ్ధిని కలిగిస్తోందని, సంక్షేమ పథకాల రూపంలో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.50వేల నంచి రూ.1.80 లక్షల వరకు సాయం అందిస్తోందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సూపర్ -6 అమలుతో ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగాయన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు.. రాష్ట్ర అభివృద్ధిలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కా ప్రణాళికతో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, టీడీపీ నాయకులు ముల్లా కరిముల్లా, గోపిదేశి వెంకటేశ్వర్లు, మామిళ్ళ దాసు, రాయి పద్మ, ఒంటిపులి వెంకట, ఫ్రాన్సిస్, నాగరాజు, చిన్ని, అజారుద్దీన్, అబ్దుల్ మజీద్, ధరియా వలి, కరిముల్లా, మజారుద్దీన్, అమర రమాదేవి, అమర మణి, బెజ్జం రవి, షేక్ సుభాని, ప్రతాప్, సువార్త, పిల్లి లెనిన్ , మచ్చా వెంకటేశ్వర్లు, నక్కా నరసింహారావు, పుల్లేశ్వరావు, నాగ బాబు, భారత్, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇనుమెళ్లలో వైభవంగా ఆలయ నిర్మాణాలకు శంకుస్థాపన

## ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ దంపతులు

వినుకొండ (చైతన్యరథం): ఈపూరు మండలం ఇనుమెళ్ల గ్రామంలో శ్రీ భావన్నారాయణ స్వామి మరియు శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాల శంకుస్థాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గారు, శ్రీమతి గోనుగుంట్ల లీలావతి గారు పాల్గొన్నారు.

స్వగ్రామమైన ఇనుమెళ్లలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జీవీ దంపతులు ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం గ్రామాభివృద్ధికి ప్రజల ఆధ్యాత్మిక సౌఖ్యానికి దోహదపడుతుందని అన్నారు. శ్రీ భావన్నారాయణ స్వామి, శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఇనుమెళ్ల గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి నీటి బొట్టునూ స్వచ్ఛంగా అందిస్తాం

## తక్కెళ్లపాడు రిజర్వాయర్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నగర ప్రజలకు ప్రతి నీటి బొట్టునూ స్వచ్ఛంగా అందిస్తామని, ప్రజలు ఎలాంటి అపోహలు పడొద్దని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. ఆదివారం స్థానిక తక్కెళ్ళపాడు రిజర్వాయర్, నెహ్రూ నగర్ తోపాటు ఇతర ఈఎల్ఎస్ పాయింట్లను ఎమ్మెల్యే నసీర్ స్వయంగా పరిశీలించారు. గుంటూరు నగరంలో కొన్ని ప్రాంతాలలో అపరిశుభ్రమైన నీరు సరఫరా అవుతుందన్న ఫిర్యాదుల నేపథ్యంలో శుద్ధీకరణ వ్యవస్థల గురించి వాటర్ సప్లై అధికారులతో మాట్లాడి ప్రతి వ్యవస్థలో మంచినీటి శుద్ధి జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తక్కెళ్లపాడు రిజర్వాయర్ కు కృష్ణా నది నుంచి రా వాటర్ సరఫరా జరుగుతుందని, ఈ నీరు పట్టిసీమ నుంచి రావడంతో కొంత రంగు మారిందని చెప్పారు. అయితే ప్రతి రిజర్వాయర్ వద్ద క్లోరినేషన్ నుంచి ట్యాంకుల ద్వారా ఇంటింటికి సరఫరా వరకు అంచలంచల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సచివాలయ ఎమినిటీస్ సెక్రటరీలు ప్రతి రోజూ ప్రతి పది ఇళ్లకు ఒక ఇంటికి సరఫరా అవుతున్న నీటిని పరిశీలించాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలు చెందాల్సిన పనిలేదని స్వచ్ఛమైన నీరు అందిస్తున్నామని చెప్పారు. క్లోరి నేషన్ గాని, ట్యాంకుల శుభ్రతగానీ పక్కాగా జరుగుతుందన్నారు. ప్రజలకు ఇంకా ఎక్కడైనా అపరిశుభ్రత నీటి సరఫరా జరుగుతుంటే వెంటనే 103కి ఫిర్యాదు చేయాలని, మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపడతారని తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు.



# చంద్రన్నది చేతల ప్రభుత్వం

## టిడ్కో ఇళ్లను పరిశీలించిన పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు (చైతన్యరథం): వైసీపీ హయాంలో టిడ్కో ఇళ్లు ఎదురు చూపులుగా మిగిలాయని కూటమి పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారమయిందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. జగన్ పాలనలో పేదవాడి ఇల్లు అర్థంతరంగా ఆగిపోయిందన్నారు. కూటమి పాలనలో సొంతింటి తాళం చేతికి వస్తోందన్నారు. ఆగిపోయిన పనులను నాజకీయాలకు అతీతంగా తాము పూర్తి చేస్తున్నామన్నారు. వాళ్లు ఆపిన అభివృద్ధిని మేము పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదన్నారు. పనులతో సమాధానం చెప్పే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఉయ్యూరు పట్టణంలోని టిడ్కో స్వగృహ సందర్శన యాత్ర కార్యక్రమంలో లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు బోడే ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేద కుటుంబాలు ఎదురుచూసిన టిడ్కో ఇళ్లకు ఇప్పుడు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతోందని అన్నారు. పేదవాడికి ఇల్లు ఇవ్వడం అంటే కేవలం నాలుగు గోడలు కట్టడం కాదన్నారు. ఆ ఇంటితో పాటు గౌరవంగా, ఆరోగ్యంగా, సురక్షితంగా జీవించే వాతావరణాన్ని కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని వివరించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టి,పేద కుటుంబాలకు ఇళ్లతో పాటు రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, పార్కులు, పాఠశాలలు వంటి మౌలిక వసతులతో సమగ్ర నివాస సముదాయాలను అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాలపై నిర్లక్ష్య వైఖరి అవలంబించిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రభుత్వాలు మారవచ్చు కానీ పేదవాడి సొంతింటి కల ఎందుకు మారాలని ప్రశ్నించారు. పేదవాడికి ఇల్లు పూర్తి చేయాల్సిన ప్రభుత్వం, .ఇళ్ల నిర్మాణంపై దృష్టి పెట్టకుండా రంగులు మార్చడానికే పరిమితమైంది అని ఎద్దేవా చేశారు. ఇళ్లు పూర్తి చేయలేని వారు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏళ్లుగా నిలిచిపోయిన టిడ్కో గృహాల పనులను తిరిగి ప్రారంభించి వేగవంతం చేశామని తెలిపారు. నవంబర్,డిసెంబర్ నెలల్లో నిర్మాణ పనులను పూర్తి చేసి, జనవరి 15లోగా ప్రతి లబ్ధిదారుడి చేతికి సొంతింటి తాళం అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ గారు స్పష్టం చేశారు. టిడ్కో గృహాల వద్ద సుమారు రూ.13 కోట్లతో సమగ్ర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని లైటింగ్,పార్కులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్,హాస్పిటల్,స్కూల్, అంగన్వాడీ, సూపర్ మార్కెట్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, టిడ్కో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...



# రూ. 1.01 కోట్లతో మహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం

## శంకుస్థాపన చేసిన మంత్రి నారాయణ దంపతులు

నెల్లూరు (చైతన్యరథం): స్థానిక నవాబుపేటలోని అత్యంత ప్రాచీనమైన బలిజ వారి శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరగగా, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి రమాదేవితో కలసి పాల్గొని వాస్తు పూజ, అమ్మవారి హోమం నిర్వహించారు. పూర్ణకుంభంతో స్వాగతం అందుకున్న మంత్రి దంపతులు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి నారాయణ మాట్లాడరు..అమ్మవారి సేవ చేయడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని, 2019లోనే ఆలయ స్థల సేకరణ కోసం 23 అంకణాల స్థలానికి 28 లక్షలు అందించామని, ప్రస్తుతం దాతల సాయంతో 1.01 కోట్ల అంచనా వ్యయంతో ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నామని వెల్లడిస్తూ, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి పురపాలక శాఖ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఆలయ నిర్మాణానికి దేవస్థాన కమిటీ, బలిజ సంక్షేమ నాయకులు, దాతలకు అభినందనలు తెలిపిన మంత్రి, భక్తులందరూ ఈ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక మహిళలు రాఖీలు కట్టగా ఆయన వారికి స్వీట్లు తినిపించి ఆప్యాయత చాటుకోగా, కార్యక్రమం అనంతరం డాక్టర్ పోకల రవి (5 లక్షలు), పప్పు నారాయణ (2 లక్షలు), సుబ్రహ్మణ్యం ( 1 లక్ష), రంగయ్య నాయుడు ( 25 వేలు) ముందుకు వచ్చి మొత్తం 8.25 లక్షల నగదు విరాళాలను మంత్రి నారాయణకు అందజేశారు. ఈ పవిత్ర కార్యక్రమంలో మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, నగరాధ్యక్షుడు మామిడాల మధు, 7వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి మరియు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వంద్వనీతికి నిలువుటద్దం జగన్‌రెడ్డి

## నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి




నెల్లూరు (చైతన్యరథం): జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వర రెడ్డి మాట్లాడారు. అధికారంలో ఉంటే ఒకలా, ప్రతిపక్షంలో ఉంటే మరోలా మాట్లాడటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి నైజమని ధ్వజమెత్తారు. 2021 లో స్థానిక సంస్థల ఎన్నికల జరిగినప్పుడు తన పార్టీ శాసనసభ్యులు, నియోజకవర్గాల్లో ఎక్కువ ఏకగ్రీవాలు చేయకపోతే టికెట్ ఇవ్వనన్నాడు. ఇప్పుడు ఎవరి నియోజకవర్గంలో ఏకగ్రీవాలు జరిగితే ఆ నియోజకవర్గ సమన్వయకర్త కు టికెట్ ఇవ్వను అని అంటున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరుగుతున్నప్పుడు, స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలు అయితే తప్పేమీ అని నాడు వైసీపీ నాయకులు అడ్డంగా వాదించి ఇప్పుడేమో ఏకగ్రీవాలు జరగటానికి వీలులేదు అంటున్నారన్నారని విమర్శించారు. 2021 స్థానిక సంస్థలు ఎన్నికల్లో అధికార దుర్వినియోగం చేసి అనేక అక్రమాలకు పాల్పడి దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా బలవంతపు ఏకగ్రీవాలు చేయించారని గుర్తు చేశారు. ప్రతిపక్షపార్టీల వారి నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్న అధికారాన్ని అడ్డంపెట్టుకొని వాటిని తిరస్కరించడం, కొన్ని చోట్ల బలవంతంగా చించివేయడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. మరికొన్ని చోట్ల పోటీలో ఉన్న అభ్యర్థుల మీద దొంగ కేసులు పెట్టించి, వారిని అరెస్టు చేయించి,పోలీస్ స్టేషన్లకు తీసుకెళ్లి పోలీస్ స్టేషన్ లోనే బలవంతంగా నామినేషన్ ఉపసంహరణ పత్రాలు పై సంతకాలు తీసుకొని ఏకగ్రీవం చేసుకున్నారని ఆరోపించారు. మాచర్ల, పుంగనూరు లాంటి చోట్ల దాడులకు పాల్పడి, భయబ్రాంతులకు గురిచేసి నామనేషన్లు వేయకుండా అడ్డుకున్నారన్నారు. రాష్ట్రంలో 660 జెడ్పీటీసీలకు గాను126, 9696 ఎంపీటీసీ లకు గాను 2371, 13097 గ్రామ పంచాయతీలకు గాను 2196, 1.31,325 పంచాయతీ వార్డులకు గాను 47,400, 2711మున్సిపల్ వార్డులు, డివిజన్‌లకు గాను 590ని బలవంతంగా ఏకగ్రీవం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. ఇవన్నీ చూసిన తర్వాత నాటి ప్రతిపక్ష పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ ఎన్నికలను బహిష్కరించిందని గుర్తు చేశారు. నాడేమో అధికారాన్ని అడ్డంపెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడి, బలవంతపు ఏకగ్రీవాలు చేయడమే కాకుండా, ఆ ఏకగ్రీవాలు తన పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని జగన్మోహన్ రెడ్డి సమర్థించుకున్నారన్నారు. ఇప్పుడేమో అసలు ఏకగ్రీవాలే జరగకూడదు అనడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏకగ్రీవాలను ప్రోత్సహించడం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వాటిని వ్యతిరేకించడం జగన్మోహన్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.

# విడుదలకు వెలుగొండ జలాలు సిద్ధం

## గిద్దలూరు నియోజకవర్గంలో పండగ వాతావరణం

గిద్దలూరు (చైతన్యరథం): పశ్చిమ ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజల, రైతాంగపు దశాబ్దాల నాటి కల నెరవేరుతున్న చారిత్రాత్మక ఘట్టం ఆసన్నమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో వెలిగొండ ప్రాజెక్టు పనులను ఎన్నడూ లేని విధంగా వేగవంతం చేశారు. నాడు ఇదే వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నారా చంద్రబాబు నాయుడు, మళ్లీ ఈ ప్రాజెక్టును పూర్తి చేసి సోమవారం వెలిగొండ జలాలను జాతికి అంకితం చేస్తూ విడుదల చేయనుండటం ఎంతో శుభపరిణామం.

ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వెలిగొండ నిర్వాసితుల కష్టాలను గుర్తించి, వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకున్న ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరువు ప్రాంతాలైన మన ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతా భావంతో గిద్దలూరు నియోజకవర్గంలో విశేష వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో కంభం పట్టణంలోని రామలయం వీధిలోని రాముల వారి గుడి నుండి చెరువుకట్ట రోడ్ లోని అంకాలమ్మ ఆలయం వరకు పెద్ద ఎత్తున మహిళామ తల్లులతో బోనాలు నిర్వహించినారు స్వయంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బోనం తలపై పెట్టుకుని అమ్మవారికి సమర్పించి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులు, మహిళలకు స్వయంగా భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ శుభ సందర్భంలో కూటమి భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, నాయకత్వాలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు మరియు నియోజకవర్గ ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి, ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.







నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా వెలిగొండ ప్రాజెక్టు నుండి నల్లమలసాగర్ రిజర్వాయర్‌కు నీటి విడుదల కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించిన గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యుడు, ఒంగోలు, నెల్లూరు జిల్లాల జోనల్ కోఆర్డినేటర్ మద్దిపాటి వెంకటరాజు

# అప్పుడు గుంతల రోడ్లతో అవస్థలు పడ్డాం.... ఇప్పుడు కొత్త రోడ్లపై విహరిస్తున్నాం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గుంతల రోడ్లమీద నడిచామని ఇప్పుడు అధికారంలోకి వచ్చాక అదే చోట నూతన రోడ్లు వేసి చూపిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం ఆమె ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా వద్దుపల్లి సమీపంలోని... 33/11 కేవీ వి-ద్యుత్ సబ్ స్టేషన్ వద్ద 25 మంది రైతులకు 25కే.వి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేశారు. ఎన్నో రోజులుగా ట్రాన్స్ఫార్మర్ల కోసం ఎదురుచూస్తున్నామని.. ఇప్పుడు అవి రావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సునీతకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అక్కడే పరిటాల రవీంద్ర 68వ జయంతి సందర్భంగా టిడిపి నాయకులు అభిమానులు తెచ్చిన కట్ చేశారు. ఆ తర్వాత నూతన రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రం నుంచి బి.యాలేరు మీదుగా కూడేరు మండల సరిహద్దు వరకు రూ.3కోట్ల పి.ఆర్.ఆర్ – ప్లైన్ నిధులతో, 6కిలోమీటర్లు తారురోడ్డు, ఆత్మకూరు మండలకేంద్రంనుంచి, కళ్యాణదుర్గం నియోజకవర్గం, నుసి కొట్టాల గ్రామ సరిహద్దు వరకు 1.10 కోట్ల పి.ఆర్.ఆర్, ప్లైన్ నిధులతో, 2 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణం కోసం భూమి పూజలు చేశారు. అలాగే ఆత్మకూరు మండల కేంద్రంలోని ఓ.సి కాలనీలో, 65లక్షలు, బీసీ కాలనీలో 35లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సి.సి.రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఒక పండుగ వాతావరణంలో ఈ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు జరిగాయి. ఆత్మకూరు మండలం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన చంద్రన్న అనే రైతుకు చెందిన గొర్రెలు విషపునీళ్లు తాగి చనిపోగా...ఎన్ఆర్ఐ ప్రభాకర్ 20వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవి 68వ జయంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. అక్కడ కేక్ కట్ చేసి.. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రవి జయంతి సందర్భంగా చిరు వ్యాపారులకు 20తోపుడు బండ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర జయంతి కార్యక్రమాన్ని ఆత్మకూరు మండలంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో నిర్వహించారని వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు తెలిపారు. ఇంత మంచి రోజున అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం కూడా సంతోషంగా ఉందని అన్నారు. కక్కలపల్లి టమోటా మండీల నిర్వాహకులు రాప్తాడు నియోజకవర్గంలోని 6మండలాలలో ఉన్న చిరు వ్యాపారుల ఉపాధికి ఊతం కల్పించే ఆలోచనతో ముందుకు రావడం అభినందించదగ్గ విషయమన్నారు. 18లక్షల రూపాయలు విలువైన, 120 తోపుడు బండ్లను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. రాప్తాడు మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బోయపాటి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారన్నారు. ఆత్మకూరు మండలంలో ప్రజలు నన్ను ఆదరించి మంచి మెజారిటీతో గెలిపించారని అందుకే.. గతంలో ఎప్పుడు లేని విధంగా ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు అసలు రోడ్లే లేని గ్రామాలకు కొత్త రోడ్లు తీసుకొచ్చామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పాదయాత్ర చేసినప్పుడు గుంతలు పడ్డ రోడ్లమీద వెళ్లామని.. ఇప్పుడు ఆస్థానంలో కొత్త రోడ్లు కనిపిస్తున్నాయన్నారు. ఈ రెండేళ్లలోనే ఆత్మకూరు మండలంలో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని.. ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఎదుర్కొని నిలిచారని అలాంటి వారిని నేను ఎప్పటికీ మరువలేనని అన్నారు. చాలామంది కొత్త పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని త్వరలోనే అవి మంజూరవుతాయని ఎమ్మెల్యే సునీత తెలిపారు..

## దశాబ్దాల కష్టానికి ప్రతిఫలం.. వెలిగొండ సాకారం : మాజీమంత్రి దేవినేని ఉమా

కనిగిరి (చైతన్యరథం): దశాబ్దాలుగా ప్రకాశం, నెల్లూరు, కడప, బాపట్ల జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారం కావడం చారిత్రాత్మక ఘట్టమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మార్కాపురం జిల్లా కనిగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి దేవినేని ఉమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కృష్ణమ్మ నీరు నల్లమల సాగర్‌కు చేరే అపూర్వ ఘట్టం ఆవిష్కృతం కానుందని తెలిపారు.

వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన నాయకుడే.. దానిని పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు దూరదృష్టి వల్లే తెలుగు గంగ, హంద్రీ నీవా, గాలేరు, నగరి వంటి ప్రాజెక్టుల ద్వారా రాయలసీమలోని నాలుగు జిల్లాలకు సాగునీరు అందించి సస్యశ్యామలం అయ్యాయన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల ద్వారా చెన్నై నగరానికి తాగునీరు అందించే ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు.

# అమృతమూర్తి పల్లె ఉమాకు ఘన నివాళులు

### 8వ వర్ధంతి సందర్భంగా జనసంద్రంగా మారిన పల్లె వ్యవసాయ క్షేత్రం

రాప్తాడు (చైతన్యరథం): పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అమృతమూర్తి, సేవామూర్తి, దివంగత పల్లె ఉమా 8వ వర్ధంతి సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం రాప్తాడు మండలం ప్రసన్నాయనపల్లి సమీపంలోని పల్లె వ్యవసాయ క్షేత్రంలోని పల్లె ఉమా ఘాట్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, మనుమడు వియాన్, మనుమరాలు వన్షా, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, ఆయన సతీమణి సౌభాగ్యరాణి తదితర కుటుంబ సభ్యులు పల్లె ఉమా ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి అశ్రు నివాళులు అర్పించారు.

### రాయలసీమ విద్యాభివృద్ధికి కృషి

పల్లె ఉమా కేవలం ఒక వ్యక్తి కాదని.. ఒక వ్యవస్థ అని కుటుంబ సభ్యులు, అభిమానులు కొనియాడారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. పేద విద్యార్థులకు అండగా నిలవడంతో పాటు అనేక కుటుంబాలకు ఆపన్నహస్తం అందించిన ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన దైవస్వరూపురాలిగా పల్లె ఉమా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆమె అందించిన ఆత్మీయత, అభిమానం, ఆదరణను ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ప్రజలే దేవుళ్లుగా భావించే పల్లె కుటుంబం సేవా సంప్రదాయాన్ని కొనసాగిస్తోందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఎలాంటి పదవిలో లేకపోయినా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్నారని అన్నారు. కులం, మతం, వర్గం, వర్ణం అనే తేడాలు లేకుండా ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయ సహకారాలు అందించడం పల్లె కుటుంబానికి అనవాయితీగా వస్తోందన్నారు. పల్లె ఉమా చూపిన సేవా మార్గాన్ని కుటుంబ సభ్యులు కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.

### భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు

పల్లె ఉమాకు నివాళులు అర్పించేందుకు పుట్టపర్తి నియోజకవర్గం నుంచే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, దగ్గుపాటి వెంకటప్రసాద్, ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ ప్రకాశ్ నాయుడు, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు శ్రీనివాసమూర్తి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, మాజీ డైరెక్టర్ రాయల్ మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిల్లా పల్లవి, రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, బీజేపీ నాయకులు చిరంజీవి రెడ్డి, హరికృష్ణ, సురేంద్ర, జ్యోతి ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, అబ్దుల్లా తదితరులు హాజరై నివాళులు అర్పించారు. టీడీపీ, బీజేపీ, జనసేనతో పాటు కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు, పల్లె ఉమా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం, సేవా కార్యక్రమాలు

పల్లె ఉమా వర్ధంతి సందర్భంగా పల్లె ఉమా ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం , అన్నదానం ,నిత్యవసర సరుకులు,దుస్తుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలకు అన్నవితరణ చేశారు. పేదలకు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులను అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, మనుమడు వియాన్, మనుమరాలు వన్షా, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పేదలకు నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందజేశారు.


### పల్లె ఉమా సేవలు చిరస్మరణీయం

పల్లె ఉమా భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆమె చేసిన సేవలు, చూపిన ఆత్మీయత, పేదల పట్ల ఆమెకున్న మానవత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లాల నుంచి వేలాది మంది పల్లె అభిమానులు ,కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులతో రండి..సహకారం అందిస్తాం

- ◆ స్వర్ణాంధ్రలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలి
- ◆ ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపు
- ◆ ఘనంగా మలేషియా తెలుగు సంఘం 70వ వార్షికోత్సవం
- ◆ పాల్గొన్న పెనాంగ్ సీఎం, 8 దేశాల తెలుగు ప్రతినిధులు

**పెనాంగ్:** ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర-2047గా తీర్చిదిద్దే లక్ష్యంలో ప్రవాసాంధ్రులు కీలక భాగస్వాములు కావాలని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. విదేశాల్లో సంపాదించిన అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులను రాష్ట్ర అభివృద్ధికి వినియోగించాలని కోరారు. మలేషియా తెలుగు సంఘం (టీఏఎం) 70వ ప్లాటినం జూబ్లీ వేడుకలు శనివారం పెనాంగ్ వాటర్‌ఫ్రంట్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పెనాంగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌ కోన్ యో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రముఖులు వివరించారు. అనంతరం ముఖ్యఅతిథుల చేతుల మీదుగా కవుటూరు రత్నకుమార్, ప్రముఖ నటుడు, రచయిత తనికెళ్ల భరణికి పురస్కారాలు అందజేశారు. అలాగే ఇతర దేశాల నుంచి వచ్చిన ప్రముఖులు కూడా పురస్కారాలు అందుకున్నారు. ఈ వేడుకలకు సుమారు 8 దేశాల నుంచి అంతర్జాతీయ తెలుగు ప్రతినిధులు హాజరయ్యారు. మలేషియాలోని వివిధ ప్రాంతాల నుంచి తెలుగు భాషాభిమానులు, సాంస్కృతిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 600 మందికి పైగా ప్రతినిధులు, అతిథులు, తెలుగు అభిమానుల సమక్షంలో వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి.




**టీఏఎం ప్రస్థానం స్ఫూర్తిదాయకం**

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మలేషియా తెలుగు సంఘం 1955లో చిన్న విత్తనంలా ప్రారంభమై 70 ఏళ్లలో మహావృక్షంగా ఎదిగిందని కొనియాడారు. ప్రస్తుతం సుమారు 5 లక్షల మంది తెలుగు ప్రజలకు సంస్థ అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. టీఏఎం ప్రస్థానం ఒక సంస్థ విజయగాథ మాత్రమే కాదు..ఏడు తరాల కృషికి, మలేషియా తెలుగు సమాజం ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారని ప్రశంసించారు.

**కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాం**

ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర-2047గా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, పెట్టుబడులు, పరిశ్రమలు, సాంకేతికత, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టిస్తున్నామని చెప్పారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రవాసాంధ్రులు కీలక భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. గడ్డ ఏదైనా.. మన రక్తం తెలుగు.. మన మూలాలు ఆంధ్రప్రదేశ్ అంటూ మాతృభూమితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు.







**పెట్టుబడిదారులకు పూర్తి సహకారం**

మలేషియాలోని తెలుగు పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆహార ప్రాసెసింగ్, తయారీ రంగం, పర్యాటకం, డిజిటల్ సేవలు తదితర రంగాల్లో రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ఆరు నూతన పారిశ్రామిక విధానాలను ప్రభుత్వం తీసుకొచ్చిందని తెలిపారు. ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు అమరావతితో పాటు విశాఖపట్నం, తిరుపతి, అనంతపురంలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కేంద్రాల ద్వారా కొత్త ఆలోచనలు, స్టార్టప్‌లు, చిన్న పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని చెప్పారు.



**ప్రవాసాంధ్రుల రక్షణకు ప్రత్యేక సేవలు**

విదేశాల్లో ఉన్న ప్రవాసాంధ్రుల రక్షణ, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఏపీఎన్ఆర్టీ ద్వారా రూ.10 లక్షల ఉచిత ప్రమాద బీమా, 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్, ఎన్ఆర్ఐ సెల్, పెట్టుబడుల కోసం వన్‌స్టాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ప్రవాసాంధ్రుల రక్షణ, హక్కులు, సంక్షేమం, భాగస్వామ్యం కోసం ఎన్ఆర్టీ శాఖ మంత్రిగా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఏపీ ప్రభుత్వం ప్రవాసాంధ్రుల కోసం ఎప్పుడూ తలుపులు తెరిచి ఉంచుతుందని పేర్కొన్నారు.

**మాతృభూమి అభివృద్ధికి కలిసిరావాలి**

మలేషియాలో తెలుగు ప్రజలు సాధించిన విజయాలు గర్వకారణమని తెలిపారు. అక్కడి అభివృద్ధిలో భాగస్వాములవుతూనే మాతృభూమి అభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడం ద్వారా వ్యాపార అవకాశాలతో పాటు రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. స్వర్ణాంధ్రలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# భారత డీఎన్ఏలోనే భిన్నత్వంలో ఏకత్వం

- ◆ ఎన్ఆర్ఐలు కర్మభూమి అమెరికాకు విధేయంగా ఉండాలి
- ◆ ఎంత సంపాదించాం కాదు..ఎంత పంచామన్నదే ముఖ్యం
- ◆ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్
- ◆ న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ మీటింగ్ విజయవంతం




**న్యూయార్క్:** భారతదేశపు డీఎన్ఏలోనే భిన్నత్వంలో ఏకత్వం ఉందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ పేర్కొన్నారు. న్యూయార్క్ నగరంలోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో 'అమెరికన్ హిందూస్ ఫర్ ఎంగేజ్‌మెంట్ అండ్ డైలాగ్' (ఏహెచ్ఈఏడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూనివర్సల్ వననెస్ సెలబ్రేషన్స్' సదస్సులో ఆయన కీలక ప్రసంగం చేశారు. సుమారు 6000 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 39 రాష్ట్రాల నుంచి 250 మంది విద్యార్థులు, 853 నగరాల నుంచి, 250 సంస్థల నుంచి ప్రతినిధులు వచ్చారు. మోహన్ భగవత్ మాట్లాడుతూ అమెరికా అనగానే 'బహుళత్వం' (ప్లూరలిజం) గుర్తొస్తుందని, భారత్ అనగానే 'భిన్నత్వంలో ఏకత్వం' స్ఫురిస్తుందని, ఈ రెండూ భారతీయుల జన్యువుల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. జీవనశైలి, భౌతిక అవసరాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ అంతర్గత ఏకత్వమే అందరినీ కలుపుతుందని వివరించారు. మానవతా దృక్పథం, సానుభూతిని వివరించేందుకు ఆయన ఒక ఉదాహరణను ప్రస్తావించారు. ఆకలితో ఉన్న వ్యక్తి మన ముందు నిలబడి ఆహారం వైపు చూస్తున్నప్పుడు, అతడిని గమనిస్తూ ఒక్క మెతుకు కూడా ఇవ్వకుండా ఎవరూ భోజనం చేయలేరని, అదే మనుషుల్లోని అంతర్గత మానవత్వమని పేర్కొన్నారు. జంతువులు కేవలం మనుగడ, తిండి వరకే ఆలోచిస్తాయి.. కానీ మంచిచెడులను గుర్తించి ఆలోచించే విచక్షణ జ్ఞానం ఒక్క మానవులకే ఉందని సందేశమిచ్చారు. అమెరికాలో నివసిస్తున్న, పనిచేస్తున్న భారతీయులు కర్మభూమికి సంపూర్ణ విధేయతతో ఉండాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉటంకిస్తూ భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ విధి అని తెలిపారు. భౌతిక సుఖాలు తాత్కాలికమని, అవి శాశ్వతమైన సంతృప్తిని ఇవ్వలేవని తెలిపారు. డబ్బు సంపాదన, భౌతిక విజయాలే జీవితంలో అంతిమ లక్ష్యాలు కాదని హితవు పలికారు. "మనం ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు.. ఎంత పంచుతున్నామన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. హిందుత్వం అనేది ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తిస్తుందని, ఒకే సత్యానికి చేరవేసే విభిన్న మార్గాలను అంగీకరిస్తుందని స్పష్టం చేశారు.



**స్వయం సేవకులకు అందరూ ఒక్కటే**

2018లో ఢిల్లీలో నేను ప్రసంగిస్తున్నప్పుడు అక్కడున్న కొందరు ముస్లిం సోదరులు నన్ను ఒక ప్రశ్న అడిగారు. మీరు హిందూ సంస్థ. మరి మా ముస్లింల పరిస్థితి ఏమిటి? మమ్మల్ని తరిమేస్తారా? అని అడిగారు. అప్పుడు నేను వారితో ఈ దేశంలో ముస్లింలు ఉండకూడదని ఏ హిందువైనా అనుకుంటే అతను హిందువుగా తన అస్తిత్వాన్ని కోల్పోతాడు అని చెప్పాను అని వివరించారు. హర్యానాలో జరిగిన మరో సంఘటనను ప్రస్తావిస్తూ మా వాలంటీర్లు అందరికీ సమానంగా సేవ చేస్తారు. దాద్రి అనే ప్రదేశం వద్ద రెండు విమానాలు ఢీకొనగా ప్రయాణికులలో అత్యధికులు ముస్లింలు. మా స్వయం సేవకులు వారికి సేవ చేశారు.. కొందరు మృతిచెందగా అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారని గుర్తుచేశారు. మానవ ఐక్యత నిరంతరం ప్రజలకు గుర్తుచేయకపోతే సమాజంలో విపరీత ధోరణులు తలెత్తుతాయని సందేశమిచ్చారు.




# నిఫ్ట్ కాన్వొకేషన్‌కు ముఖ్యఅతిథిగా రాష్ట్రపతి

న్యూఢిల్లీ: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కంబైన్డ్ కాన్వొకేషన్ 2026కు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆగస్టు 31న న్యూఢిల్లీలో జరగనున్న ఈ వేడుకలో ఎన్ఐఎఫ్‌టీ అధికారిక విజిటర్‌గా ఆమె పాల్గొని పట్టభద్రులకు డిగ్రీలను అందజేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న 18 ఎన్ఐఎఫ్‌టీ క్యాంపస్‌లకు చెందిన విద్యార్థులు ఈ సంయుక్త స్నాతకోత్సవంలో పాల్గొంటారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాలుపంచు కుంటారు. విద్యార్థుల విద్యా ప్రతిభ, సృజనాత్మకత, కృషిని గుర్తించేందుకు ఈ కాన్వొకేషన్ నిర్వహిస్తున్నారు. ప్రతి క్యాంపస్ నుంచి అన్ని కోర్సుల్లో అత్యధిక సీజీపీఏ సాధించిన ఉత్తమ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్‌తో సత్కరిస్తారు. ఈ ఉమ్మడి వేడుక అనంతరం, ఆయా క్యాంపస్‌ల వారీగా డిగ్రీల పంపిణీ కార్యక్ర మాలు జరుగుతాయి.

**ఫ్యాషన్ విద్యలో అగ్రగామి**

1986లో కేంద్ర జౌళి శాఖ పరిధిలో ఏర్పాటైన ఎన్ఐఎఫ్‌టీ, 2006 ఎన్ఐఎఫ్‌టీ చట్టం ద్వారా చట్టబద్ధమైన సంస్థగా మారింది. సంప్రదాయ కళలు, ఆధునిక డిజైన్, సాంకేతికతను మిళితం చేస్తూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 క్యాంపస్‌లతో భారతదేశ ఫ్యాషన్ విద్యా రంగంలో అగ్రగామిగా నిలిచింది. 'వికసిత్ భారత్' సాధనలో ఈ యువ డిజైనర్లు కీలక పాత్ర పోషిస్తారని కేంద్ర ప్రభు త్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# దేశానికి డ్రగ్స్ పీడ వదిలిపోవాలి

**'మన్ కీ బాత్'లో ప్రధాని పిలుపు**



న్యూఢిల్లీ: వికసిత్ భారత్ లక్ష్యం సాకారమయ్యేందుకు దేశానికి డ్రగ్స్ పీడ వదిలిపోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. మన్ కీ బాత్ రేడియో కార్యక్రమం 137వ ఎపిసోడ్‌లో నేడు ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశ భవితను కాపాడుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఇటీవల ప్రారంభమైన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమం' విజయవంతంగా సాగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భారీ సంఖ్యలో యువత ఈ కార్యక్రమంలో పాల్గొం టోందని చెప్పారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కంటెంట్ క్రియేటర్లు తమ తమ భాషల్లో ప్రచారం చేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఈ వ్యసనం కుటుంబాలను, సమాజాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు యువత ఎందుకు దూరంగా ఉండాలో విశదీకరించాలని కంటెంట్ క్రియేటర్లకు సూచించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న వారిని, ఈ వ్యసనానికి బానిసలైన వారికి సాయం చేసే వారిని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించారు. వందేమాతరం గేయాన్ని రచించి 150 ఏళ్లు పూర్తైన సందర్భంలో ఈ సంవత్సరం భారతీయు లందరికీ ఎంతో ప్రత్యేకమైనదని కూడా ప్రధాని చెప్పారు. సూర్యపథ్ తిరంగా కార్యక్రమం ద్వారా ఈ ఏడాది మువ్వన్నెల జెండా యావత్ ప్రపంచాన్ని చుట్టొచ్చిందని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఉద్దేశించిన పీఎం స్వనిధి యోజన గురించి ప్రధాని మాట్లాడారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 35 లక్షల మంది మహిళలు తమ వ్యాపారాలను విస్తరించగలిగారని అన్నారు. పరిశరాల పరిశు భ్రతపై నిరంతరం దృష్టి పెట్టాలని కూడా పిలుపునిచ్చారు. స్థానిక ఉత్పత్తులకు భారతీయులు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా సూచించారు.

## ఉజ్బెకిస్థాన్ ప్రెసిడెంట్‌తో ప్రధాని మోదీ చర్చలు



తాష్కెంట్: భారత్, ఉజ్బెకిస్థాన్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ, ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయేవ్ ఉజ్బెకిస్థాన్‌లోని 'కుక్సరోయ్ ప్రెసిడెన్షియల్ ప్యాలెస్' వేదికగా కీలక చర్చలు నిర్వహించారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ ధోవల్, విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్, విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్, ఇంకా ఇరు దేశాలకు చెందిన పలువురు సీనియర్ దౌత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ చర్చల్లో ఇరు దేశాల నేతలు ప్రధానంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, సాంస్కృతిక సంబంధాలపై ఆయా రంగాల పురోగతిని సమీక్షించారు. భవిష్యత్తులో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన కార్యాచరణను ఖరారు చేశారు.

## పెంపుడు కుక్క నోటికి ప్లాస్టర్

**ఇంట్లోని నగలు, డబ్బు దోచుకెళ్లిన దొంగలు**



ఔరంగాబాద్ : బిహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాలో వింత దొంగతనం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో దొంగతనానికి వెళ్లిన దొంగలు.. ఇంటి ఆవరణలో ఉన్న పెంపుడు కుక్క అరవకుండా ఉండేందుకు దాని నోటికి ప్లాస్టర్ వేశారు. ఆ తర్వాత ఇంట్లోకి చొరబడి లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదును దోచుకెళ్లారు. పోలీసులు, బాధితుడు అలోక్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం కొందరు దొంగలు భర్వర్ గ్రామంలోని అలోక్ సింగ్ ఇంట్లో దొంగతనానికి వచ్చారు. అర్ధరాత్రి దాటిన తర్వాత భారీ వర్షం పడుతుండటం, కూలర్ శబ్దం పెద్ద మొత్తంలో వస్తుండటాన్ని దొంగలు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ఆ సమయంలో అలోక్ సింగ్, ఆయన భార్య విడివిడి గదుల్లో నిద్రిస్తున్నారు. పిల్లలు, ఇతర కుటుంబసభ్యులు చుట్టాల ఇంటికి వెళ్లారు. నిశ్శబ్దంగా లోపలికి ప్రవేశించిన దొంగలు ఇంటి ప్రాంగణంలో కట్టేసి ఉన్న పెంపుడు కుక్క నోటికి ప్లాస్టర్ వేసి సైలెంట్ చేశారు. అనంతరం రెండు గోద్రెజ్ అల్మారాలు, రెండు ఇనుప పెట్టెలను పగలగొట్టి వాటిలో దాచిన సుమారు 4 లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి నగలతో పాటు 40,000 రూపాయల నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం లేచి చూసేసరికి ఇల్లంతా చెల్లాచెదురుగా పడి ఉండటంతో అలోక్ దంపతులు షాక్‌కు గురయ్యారు. గ్రామం నడిబొడ్డున ఉన్న ఇంట్లో ఈ తరహా చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఇక, సమాచారం అందుకున్న ముఫాసిల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## 'భారత్‌రాజ్య' వెబ్‌సైట్‌కు మోదీ అభినందనలు

న్యూఢిల్లీ: కోడింగ్ రంగంతో ఎలాంటి సంబంధం లేకపోయి నా కేవలం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో భారతదేశ సుసంపన్నమైన చరిత్రను ప్రతిబింబించే 'భారత్‌రాజ్య' వెబ్‌సైట్‌ను రూపొందించిన ముంబైకి చెందిన కృష్ణ శేషాద్రి కృషిని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. ఇవాళ 'మన్ కీ బాత్' 137వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఈ డిజిటల్ చారిత్రక అట్లాస్ ప్రత్యేకత ను దేశ ప్రజలకు వివరించారు.

**ఏఐ సాంకేతికతతో 15 ఏళ్ల కల నిజం**

ఇంజినీరింగ్, ఎంబీఏ పూర్తిచేసి మార్కెటింగ్ రంగంలో స్థిరపడిన కృష్ణ శేషాద్రికి చిన్నతనం నుంచే చరిత్రపై అమితమైన ఆసక్తి ఉండేది. గత 800 ఏళ్లకు పైగా భారతదేశంలోని వివిధ జిల్లాలను ఏ కాలంలో ఏ రాజులు, రాజవంశాలు పాలించాయో వివరించే ఒక ఇంటరాక్టివ్ వెబ్‌సైట్ తయారు చేయాలని ఆయన 15 ఏళ్లుగా భావిస్తున్నారు. అయితే కోడింగ్ పరిజ్ఞానం లేకపోవడంతో ఆ ఆలోచన నిలిచిపోయింది. ఇటీవల అందుబా టులోకి వచ్చిన ఆంత్రోపిక్ సంస్థకు చెందిన 'క్లాడ్' అనే ఏఐ మోడల్ సాయంతో ఆయన తన ఆలోచనను కార్యరూపంలోకి తెచ్చారు. 'నాకు కోడింగ్‌తో ఉన్న సంబంధం నా ఇంటి పిన్‌కోడ్ మాత్రమే. అలాంటిది క్లాడ్ ఏఐ సాయంతో ఈ సైట్‌ను నిర్మించగలిగాను' అని కృష్ణ సంతోషం వ్యక్తం చేశారు.

**'మన్ కీ బాత్'లో మోదీ ప్రత్యేక సంభాషణ**

అషాఢ ఏకాదశి సందర్భంగా సోషల్ మీడియాలో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్‌పై దృష్టి సారించిన ప్రధాని మోదీ, స్వయంగా కృష్ణతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. భారత్‌రాజ్య వెబ్‌సైట్‌లో టైమ్‌లైన్ స్లైడర్‌ను జరపడం ద్వారా ఏ కాలంలో ఏ సామ్రాజ్యం ఉందో సులభంగా తెలుసుకోవచ్చని, చారిత్రక విషయాలను కథల రూపంలో ఆసక్తికరంగా అందిం చేందుకు ఇది బాగా ఉపయోగపడుతుందని మోదీ అభినం దించారు. ఈ వెబ్‌సైట్‌లో దాదాపు 1000 జిల్లాలకు సంబంధించిన 800 ఏళ్ల (క్రీ.శ. 700 నుంచి ఆధునిక కాలం వరకు) చారిత్రక డేటాను పొందుపరిచారు. విద్యా ప్రయోజనాల దృష్ట్యా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉచితంగా వాడుకునేలా దీనిని క్రియేటివ్ కామన్స్ లైసెన్స్ కింద అందుబాటులో ఉంచారు. దేశ ప్రధాని నుంచి లభించిన ఈ గుర్తింపు తన జీవితంలో లభించిన అతిపెద్ద గౌరవమని కృష్ణ శేషాద్రి ఆనందం వ్యక్తం చేశారు.



## పీడకలగా మారిన రక్షాబంధన్..

**ఫార్చ్యూనర్ ఢీకొని ముగ్గురు తోబుట్టువుల మృతి**



ఉత్తర్‌ప్రదేశ్: ఫరీదాబాద్‌లో రక్షాబంధన్ వేడుకలు ఓ కుటుంబాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తాయి. నలుగురు తోబుట్టువుల ఆనందకరమైన కలయిక.. గంటల వ్యవధిలోనే విషాదంగా మారింది. వేగంగా దూసుకొచ్చిన ఫార్చ్యూనర్ ఢీకొని ముగ్గురు తోబుట్టువులు ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అసలేం జరిగిందంటే... ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సోదరులు రక్షాబంధన్ నిర్వహించుకునేందుకు.. అఖిలేష్ (సోదరుడు) ఇంటికి వెళ్లారు. తమ ఇద్దరు సోదరులకు రాఖీలు కట్టిన ఆ సోదరీమణులు.. రాత్రంతా పండుగ వాతావరణాన్ని ఆస్వాదించారు. మరుసటి రోజు ఉదయం ఆ ముగ్గురు తోబుట్టువులు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వారిని సాగనంపేందుకు అఖిలేష్ స్థానిక బస్‌స్టాండ్ వరకు వెళ్లారు. బస్సు కోసం వేచిచూస్తుండగా.. ఇంతలో ఓ ఫార్చ్యూనర్ కారు మృత్యువులా దూసుకొచ్చింది. ఆ వాహనం వారిని బలంగా ఢీకొట్టడంతో అఖిలేష్, అవధేష్ అక్కడికక్కడే మృతిచెందారు. వారి సోదరీమణులైన సరోజ్, రాజకుమారిలకు తీవ్రగాయాలు కాగా.. హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సరోజ్ మరణించగా.. ప్రస్తుతం రాజకుమారి చికిత్స పొందుతున్నారు. అయితే ప్రమాదం జరిగిన వెంటనే ఫార్చ్యూనర్ డ్రైవర్ అక్కడి నుంచి పరారైనట్టు పోలీసులు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. ఈ ఘటనపై బీఎన్ఎస్ సెక్షన్లు 281, 125ఏ, 106(1) కింద కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం చేసినట్టు తెలిపారు.

# మనకు నిజమైన శత్రువును గుర్తించాలి

**ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ**

ఇరాన్: ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ముస్లిం దేశాలకు కీలక సూచన చేశారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాలు తమ మధ్య విభేదాలను పక్కనపెట్టి ఏకం కావాలని కోరారు. ముస్లింల మధ్య విభజన, ప్రత్యర్థులకు ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన హెచ్చరించారు. ఇస్లామిక్ యూనిటీ వీక్ సందర్భంగా ఆదివారం ఖమేనీ ఈ సందేశాన్ని తన టెలిగ్రామ్ ఖాతాలో విడుదల చేశారు. ఐక్యత, స్నేహం, పరస్పర సహకారమే ముస్లిం దేశాల సమస్యలకు పరిష్కారం అని ఖమేనీ పేర్కొన్నారు. ముస్లిం ల మధ్య విభేదాలు సృష్టించే వారు ఇస్లాం శత్రువుల ప్రయోజనా లకు సేవ చేస్తున్నట్లేనని వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల పాలకుల ను ఉద్దేశించి.. 'మీ నిజమైన శత్రువును గుర్తించండి.. వారి ప్రణాళికను అర్థం చేసుకుని ఎదుర్కోండి' అని పిలుపు నిచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్‌ను ముస్లిం దేశాల ప్రత్యర్థులుగా ఆయన పేర్కొన్నారు. ముస్లిం దేశాలు ఐక్యంగా ఉండి ఉంటే పాలస్తీనియ న్లు ఇంతగా బాధపడాల్సి వచ్చేదా అని కూడా ఆయన ప్రశ్నించా రు. గల్ఫ్ దేశాలు పరస్పరం సహకరించుకోవడం, అవసరమైన పు్పడు ఒకరికొకరు రక్షణగా నిలవడం అవసరమని ఆయన సూచించారు. ప్రస్తుతం గల్ఫ్ దేశాలతో ఇరాన్ పరోక్షంగా యుద్ధం చేస్తోంది. సౌదీ అరేబియా, యూఏఈ, జోర్డాన్, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక మౌలిక వసతులపై ఇరాన్ దాడులు చేసింది.

**డాలర్ వాడకాన్ని తగ్గించాలి**

ఇరాన్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, అమెరి కా డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా మొజ్తబా ఖమేనీ దేశ ఆర్థిక విధి విధానాలపై కీలక ప్రకటన చేశారు. బాహ్య ఆర్థిక ఒత్తిళ్లను తట్టుకుని దీర్ఘకాలిక స్థిరత్వాన్ని సాధించడానికి స్వదేశీ ఉత్పత్తిని పెంచడం, 'రెసిస్టెన్స్ ఎకానమీ'ని కేంద్ర బిందువుగా మార్చడం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ఎదుర్కొం టున్న ప్రస్తుత ఆర్థిక సవాళ్లకు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిం చడమే సరైన పరిష్కారమని ఖమేనీ పేర్కొన్నారు. ఒకవేళ స్వదేశీ ఉత్పత్తి చాలకపోతే, దిగుమతులను ఎంతో తెలివిగా, సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. దేశంలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నిత్యావసర ధరల నియంత్రణ వంటి సమస్యలను తీవ్రంగా పరిగణించాలని, పెట్టుబడులను పెంచి వాటిని అవస రమైన ఉపయోగకర రంగాల వైపు మళ్లించాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ లావాదేవీల్లో ప్రాధాన్యత కలిగి ఉన్న అమెరికా డాలర్ పాత్రను దశలవారీగా తొలగించాలని ఇరాన్ సుప్రీం లీడర్ పునరుద్ఘాటించారు.




## 1643 మంది విద్యార్థులను కాపాడిన హెచ్ఎం

నేపాల్: నేపాల్ వరదల సందర్భంగా ఓ హెడ్‌మాస్టర్ సమయస్ఫూర్తి ఏకంగా 1643 మంది విద్యార్థులను కాపాడింది. ఆ వివరాల్లోకి వెళితే.. నువాకోట్ జిల్లా, బిదుర్ మున్సిపాలిటీ పరిధిలోని త్రిశూలి లోయలో త్రిభువన్ త్రిశూలి సెకండరీ స్కూల్ ఉంది. ఈ స్కూల్‌లో 47 ఏళ్ల రాజేంద్ర దావాడి హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఉదయం 9:20 గంటల సమయంలో ఓ స్నేహితుడు రాజేంద్రకు ఫోన్ చేశాడు. నది ఉద్ధృతికి గ్రామం కొట్టుకుపోతోందని, వెంటనే పిల్లలను తీసుకుని పారిపోవాలని హెచ్చరించాడు. అదే సమయంలో ఓ విద్యార్థి తండ్రి పరిగెత్తుకుంటూ రాజేంద్ర దగ్గరకు వచ్చాడు. వరద నీరు వేగంగా పైకి వస్తోందని చెప్పాడు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న రాజేంద్ర ఉపాధ్యాయులందరినీ అలర్ట్ చేశారు. పిల్లలను క్లాస్ రూమ్‌ల నుంచి ఖాళీ చేయించారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు ఫోన్ చేసి ఎక్కడికక్కడే బస్సులను నిలిపివేయాలని ఆదేశించారు. పిల్లలందరినీ సురక్షితంగా కొండపై ఉన్న రావి చెట్టు కిందికి చేర్చారు. పిల్లలంతా సురక్షిత




ప్రాంతానికి చేరుకున్న కొద్ది నిమిషాలకే భీకరమైన వరద స్కూల్ ఉన్న ప్రాంతాన్ని ముంచెత్తింది. వరద ఉద్ధృతి కారణంగా మూడు అంతస్తుల కాంక్రీట్ భవనం పూర్తిగా కొట్టుకుపోయింది. హెడ్‌మాస్టర్ చాకచక్యంతో 1,643 మంది పిల్లలు ప్రాణాలతో బయటపడినప్పటికీ.. దురదృష్టవశాత్తూ ఇద్దరు స్కూల్ సిబ్బంది మరణించారు. సోషల్ హిస్టరీ టీచర్ సంతోష్ పరియార్ (32) తన గదికి వెళ్లగా వరదలో కొట్టుకుపోయారు. స్కూల్ తలుపులు వేయడానికి వెనక్కి వెళ్లిన స్కూల్ అటెండర్ సుల్తాన్ లామా కూడా వరద నీటిలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు.

## అమెరికాలో మళ్లీ కరోనా కలకలం

**- కొత్త లక్షణాలతో విరుచుకుపడుతున్న వైరస్**

**- 48 రాష్ట్రాల్లో కేసులు.. 9 రాష్ట్రాల్లో అధికం**



వాషింగ్టన్: కరోనా వైరస్ సమసిపోయిందని ఊపిరి పీల్చుకుం టున్న వేళ.. అమెరికాలో మరోసారి ఈ మహమ్మారి కొత్త లక్షణాలతో పంజా విసురుతోంది. అమెరికా సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) గణాంకాల ప్రకారం.. 48 రాష్ట్రాల్లో కోవిడ్ వైరస్ కేసులు (కేపీ 3.1.1, కేపీ 3, కేపీ 2, ఎల్‌బీ 1 వేరియంట్లు) పెరుగుతున్నాయి. తొమ్మిది రాష్ట్రాల్లో కేసుల తీవ్రత కాస్త ఎక్కువగా ఉంది. గతంతో పోల్చితే ఈ వైరస్ కారణంగా ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య చాలా తక్కువగా ఉండడం ఊరటనిచ్చే అంశం. జీర్ణకోశ సంబంధిత లక్షణాలతో ఈ సారి కేసులు బయటకు వస్తున్నాయి. వికారం, వాంతులు, నీళ్ల విరేచనాలతో బాధితులు ఇబ్బంది పడుతున్నట్టు న్యూయార్క్‌లోని ఫోబే పుత్నే మెమోరియల్ హాస్పిటల్ అత్యవసర సేవల విభాగం డైరెక్టర్ డాక్టర్ జేమ్స్ బ్లాక్ తెలిపారు. జీర్ణవ్యవస్థలో ఉండే ఏసీఈ2 రిసెప్టర్లపై వైరస్ దాడి చేస్తుండడంతో ఈ లక్షణాలు వెలుగు చూస్తున్నాయి. అలాగే, గొంతులో కోసేస్తున్నంత తీవ్రమైన నొప్పి, మంట ఉంటున్నాయి. వీటితోపాటు తీవ్రమైన అలసట, ఒళ్లు నొప్పులు కూడా కనిపిస్తున్నాయి. కనుక జీర్ణకోశ సమస్యలతో బాధపడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా, కోవిడ్ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. జూన్ నుంచి కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతున్నట్టు సీడీసీ డేటా స్పష్టం చేస్తోంది. అయితే, గత వేసవితో పోల్చిచూస్తే ఈ వేసవిలో కొత్త కేసుల సంఖ్య తక్కువగానే ఉందని ఎపిడెమాలజిస్ట్ జోడీ గెస్ట్ తెలిపారు. అమెరికా వ్యాప్తంగా 10–15శాతం మందికి కరోనా సోకే అవకాశం ఉందన్నారు.

## సైప్రస్ తీరంలో పడవ బోల్తా పడి ఒకరి మృతి

సైప్రస్: పశ్చిమాసియాలోని సైప్రస్ సమీపంలో 267 ప్రయాణికులతో ఉన్న పడవ ఆదివారం బోల్తా పడింది. ఈ ఘటన లో ఒకరు మరణించారు. క్రెనిరియా నుంచి టర్కీలోని టౌచుకు బయలుదేరిన ఈ పడవ నీటితో నిండిపోవడం వల్ల ప్రమాదం జరిగిందని అధికారులు చెబుతున్నారు. వెంటనే ప్రమాద స్థలానికి సహాయక సిబ్బంది చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు.

## రష్యా భీకర దాడి.. దద్దరిల్లిన ఉక్రెయిన్

రష్యా: ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా జరిపిన డ్రోన్ దాడిలో ఏకంగా 37 మంది మరణించారు. ఈ ఏడాది రష్యా చేసిన అత్యంత భీకర దాడి ఇదేనని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. బుచా జిల్లాలోని మైలా ప్రాంతంలో ఆయుధాలను నిల్వ చేసిన గోదాముపై ఈ దాడి జరిగింది. గోదాము లోపలి ఆయుధాలు పేలిపోవడంతో మంటలు సమీపంలోని ఇళ్లు, భవనాలకు వ్యాపిం చి అనేక మంది దుర్మరణం చెందారు. గురువారం నుంచి రష్యా ఉక్రెయిన్‌పై దాదాపుగా నిరంతర దాడులు చేస్తోంది. రాజధాని కియవ్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాలపై వరుస దాడులు జరగడంతో జనజీవనం స్తంభించిపోయింది. భారీగా మిసైల్స్‌ను సిద్ధం చేసిపెట్టుకున్న రష్యా క్రమం తప్పకుండా దాడులు చేస్తూ తమను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నిస్తోందని ఉక్రెయిన్ అధికారులు చెబుతున్నారు. వరుసపెట్టి జరుగుతున్న దాడులను ఎదుర్కొనే క్రమంలో



ఉక్రెయిన్ ఆయుధ నిల్వలు అడుగంటిపోవా లనే వ్యూహంతో రష్యా ముందుకెళుతోందని చెబుతున్నారు. గగతల రక్షణ వ్యవస్థకు కీలకమైన పాట్రియట్ మిసైల్స్ నిల్వలు తగ్గిపోతున్నాయని ఇప్పటికే ఉక్రెయిన్ పలుమార్లు చెప్పింది. మిసైళ్ల సరఫరా పెంచాలని అమెరికాకు విజ్ఞప్తి చేసింది. ఇక మైలాలో జరిగిన దాడిలో దాదాపు 50 భవనాలు దెబ్బతిన్నాయి. ఓ వృద్ధాశ్రమంలోని వారు కూడా దుర్మరణం చెందారు. దాదాపు 370 మందిని అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు స్థానిక అధికారులు తెలిపారు. జనావాసాల మధ్య ఆయుధాలను ఎందుకు నిల్వ చేశారని స్థానికులు కొందరు ప్రశ్నించారు. కొందరి నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా అంగీకరించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




## 750కి చేరిన నేపాల్ వరదల మృతుల సంఖ్య

నేపాల్: నేపాల్ జల ప్రళయంలో ఇప్పటివరకూ మృతిచెందిన వారి సంఖ్య 750కి చేరింది. హిమానీనదం విచ్ఛిన్నం కావడంతో ఉప్పొంగిన నదులు పలు ప్రాంతాలను ముంచెత్తాయి. ఈ ప్రకృతి విపత్తుకు నేపాల్‌లో 734 మంది, టిబెట్‌లో 16 మంది మృతిచెందారు. మరో 2,498 మంది గల్లంతు కాగా.. వీరిలో 589 మంది విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం నేపాల్ సైన్యం, పోలీసులు, ఇతర భద్రతా బలగాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయి. నేపాల్ వరదల్లో 280 మందికి పైగా భారతీయ పర్యాటకులు, యాత్రికులు గల్లంతైనట్లు అధికారులు గుర్తించారు. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారూ ఉన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 13 మంది యాత్రికుల ఆచూకీ ఇంకా లభించకపోవ డంతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. కోదారీ సరిహద్దుకు 145 మంది తెలుగు యాత్రికులు చేరుకోగా, వారిని సురక్షితంగా తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు, నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు యాత్రికుల కోసం ఢిల్లీలోని ఏపీ భవన్ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తోంది. అలాగే నేపాల్ పోలీసులు అందించిన మృతుల తొలి జాబితా ఏపీ భవన్ అధికారులకు చేరింది. ఈ జాబితాను పరిశీలించిన అనంతరం సాయంత్రానికి మృతుల వివరాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా, వరదల కారణంగా త్రిశూలి జలవిద్యుత్ ప్రాజెక్టు తీవ్రంగా ప్రభావితమైంది. ప్రాజెక్టు సొరంగాల్లో పలువురు కార్మికులు చిక్కుకున్నారు. వారిని కాపాడేందుకు నేపాల్ సైన్యం ప్రత్యేక రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిం ది. భారీ యంత్రాలతో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. విపత్తు నేపథ్యంలో నేపాల్ ప్రభుత్వం భారీగా సహాయక చర్యలు చేపట్టింది. దాదాపు 30 వేల మంది భద్రతా సిబ్బందిని సహాయక, రెస్క్యూ చర్యల్లో మోహరించింది. ఇప్పటివరకు వారు 8,186 మందిని కాపాడి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు, నేపాల్‌కు అండగా భారత్ ప్రత్యేక 'ఎయిర్ బ్రిడ్జ్' ద్వారా నిరంతరం సహాయక సామగ్రిని సరఫరా చేస్తోంది.

# మహిళల హాకీ ప్రపంచకప్ విజేత అర్జెంటీనా



మహిళల హాకీ ప్రపంచ కప్‌లో అర్జెంటీనా సంచలనం సృష్టించింది. వరుసగా నాలుగు ప్రపంచ కప్ టైటిల్లు గెలిచిన నెదర్లాండ్స్ జైత్రయాత్రకు బ్రేక్ వేసి.. ముచ్చటగా మూడోసారి విశ్వవిజేతగా నిలిచింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో నిర్ణీత సమయం ముగిసే వరకు ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. దీంతో పెనాల్టీ షూటౌట్ నిర్వహించారు. అందులో డచ్‌పై 1-3 తేడాతో అర్జెంటీనా ఘన విజయం సాధించింది. ఈ విజయంతో గత ప్రపంచ కప్ (2022) ఫైనల్‌తో పాటు టోక్యో ఒలింపిక్స్ ఫైనల్‌లో నెదర్లాండ్స్ చేతిలో ఎదురైన పరాజ యాలకు అర్జెంటీనా ప్రతీకారం తీర్చుకుంది. గతంలో 2002, 2010లోనూ నెదర్లాండ్స్‌ను ఓడించి ప్రపంచకప్ గెలిచిన అర్జెం టీనా.. తాజాగా మూడో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది.





**మ్యాచ్ సాగిందిలా..**

మొదటి 15 నిమిషాల్లో ఇరు జట్లు సమంగా పోరాడాయి. రెండో క్వార్టర్ చివరి నిమిషంలో నెదర్లాండ్స్‌కు తొలి పెనాల్టీ కార్నర్ లభించింది. ప్రపంచ నంబర్‌వన్ డ్రాగ్ ఫ్లికర్‌గా పేరున్న యిబీ జాన్సెన్ అద్భుతమైన డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్ చేసి డచ్ జట్టుకు 1-0 ఆధిక్యం అందించింది. టోర్నీలో ఆమెకు ఇది ఎనిమిదో గోల్. వెనుకబడిన అర్జెంటీనా రెండో అర్ధభాగంలో దూకుడు పెంచింది. వరుసగా పెనాల్టీ కార్నర్లు లభించినా డచ్ గోల్‌కీపర్ అన్నె వీనెండాల్ అద్భుతమైన సేవ్‌లతో అడ్డుకుంది. అయితే 54వ నిమిషంలో అర్జెంటీనాకు లభించిన ఎనిమిదో పెనాల్టీ కార్నర్ కీలకంగా మారింది. గోర్జెలానీ కొట్టిన ఫ్లిక్‌ను అడ్డుకునే క్రమంలో డచ్ గోల్‌కీపర్ జారిపడగా.. రీబౌండ్‌గా వచ్చిన బంతిని కెప్టెన్ మరియా గ్రానాటో నెట్‌లోకి పంపింది. దీంతో స్కోరు 1-1గా మారి మ్యాచ్ షూటౌట్‌కు వెళ్లింది.

**షూటౌట్‌లో అర్జెంటీనా జోరు**

పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్ తరఫున మారీన్ వీన్ మాత్రమే గోల్ చేయగా.. పీన్ సాండర్స్, ఫెలిస్ ఆల్బర్స్ అవకా శాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. అర్జెంటీనా తరఫున విక్టోరియా గ్రానాటో, బ్రిసా, సోఫియా కైరో గోల్స్ చేశా రు. జోయి డియాజ్ కొట్టిన గోల్‌ను రిఫరల్ అనంతరం రద్దు చేశారు. చివరకు అర్జెంటీనా 3-1తో షూటౌట్‌లో విజయం సాధించి ప్రపంచకప్‌ను ముద్దాడింది.

## కెప్టెన్‌గా తొలి డీఆర్ఎస్



దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మకంగా భావించే దులీప్ ట్రోఫీలో కెప్టెన్‌గా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తనదైన మార్క్‌ను చూపించాడు. కేవలం 15 ఏళ్ల వయసున్న వైభవ్ తన నాయకత్వ పటిమతో అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇషాన్ కిషన్ స్థానంలో ఈస్ట్ జోన్ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్న వైభవ్.. మొట్టమొదటి సారి డీఆర్ఎస్ తీసుకున్నాడు. అంతేకాక తాను రివ్యూ తీసుకోవడం సరైనదేనని నిరూపించుకు న్నాడు. సెమీఫైనల్ పోరులో భాగంగా, ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సెంట్రల్ జోన్ ఇన్నింగ్స్‌లో 39వ ఓవర్లో ముఖేశ్ కుమార్ వేసిన బంతి ఆర్యన్ జుయ్ (46) బ్యాట్ అంచును తాకుంటూ వికెట్ కీపర్ కుమార కుషాగ్ర చేతుల్లోకి వెళ్లింది. అయితే, ఆన్ అంపైర్ మాత్రం 'నాటౌట్'గా ప్రకటించారు. స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వైభవ్ సూర్యవంశీ తొలుత రివ్యూ కోరాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డాడు. అయినప్పటికీ, సహచర ఆటగాళ్లతో చర్చించి.. టైమ్ ముగిసే సరిగ్గా మరో 3 సెకన్లు మాత్రమే ఉందనగా తన సొంత నిర్ణయంతో రివ్యూ కోరాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకు న్నాడు. ఆ తర్వాత అల్ట్రాఎడ్జ్ పరిశీలించగా.. బంతి బ్యాట్‌ను తాకినట్లు స్పష్టంగా కనిపించింది. దీంతో అంపైర్ తన నిర్ణయాన్ని మార్చుకుని ఆర్యను ఔట్‌గా ప్రకటించాడు. 46 పరుగులు చేసి గట్టిగా క్రీజులో నిలదొక్కున్న ఆర్యన్ జుయ్ వెనుదిరగడంతో ఈస్ట్ జోన్ శిబిరంలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అతి చిన్న వయసు లోనే కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టి, కీలకమైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్న వైభవ్‌ను క్రికెట్ వర్గాలు ప్రశంసిస్తున్నాయి. భవిష్యత్తులో భారత క్రికెట్‌లో ఇతను ఒక పెద్ద సంచలనం కావడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

## శ్రీలంక ఆతిథ్య హక్కులు తొలగించిన ఐసీసీ

శ్రీలంక క్రికెట్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. 2027లో తొలిసారి జరగనున్న మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్య హక్కులను శ్రీలంక కోల్పోయింది. ఫిబ్రవరి 14 నుంచి 28 వరకు జరగాల్సిన ఈ టోర్నీ ఇక శ్రీలంకలో జరగదు. ప్రత్యామ్నాయ వేదికపై పోటీలు నిర్వహించనున్నారు. అయితే టోర్నీని ఏ దేశానికి తరలించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. తదుపరి ఐసీసీ బోర్డు సమావేశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. శ్రీలంక క్రికెట్ (ఎస్ఎల్‌సీ) వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యంపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ప్రభుత్వ నియమించిన 'ట్రాన్స్‌ఫర్మేషన్ కమిటీ' ఎస్ఎల్‌సీని నిర్వహిస్తోంది. అయితే సభ్య దేశాల క్రికెట్ బోర్డులు ప్రభుత్వ జోక్యం లేకుండా స్వతంత్రంగా పనిచేయాలన్నది ఐసీసీ నిబంధన.

**రెండేళ్లలో రెండోసారి..**

శ్రీలంకకు ఐసీసీ టోర్నీ ఆతిథ్యం చేజారడం ఇదేమీ తొలి సారి కాదు. 2023లో ప్రభుత్వ జోక్యం ఆరోపణల నేపథ్యంలో ఐసీసీ శ్రీలంక క్రికెట్‌ను సస్పెండ్ చేసింది. ఆ తర్వాత 2024 పురుషుల అండర్-19 ప్రపంచకప్ ఆతిథ్యాన్ని కూడా శ్రీలంక కోల్పోయింది. ఆ టోర్నీని దక్షిణాఫ్రికాలో నిర్వహించారు. 2027 మహిళల ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరు జట్లు పాల్గొనాల్సి ఉంది. తొలుత ర్యాంకింగ్స్‌లో ముందున్న జట్లతో పాటు ఆతిథ్య దేశానికి కూడా చోటు కల్పించేలా అర్హత విధానం రూపొందిం చారు. ప్రస్తుతం శ్రీలంక ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆతిథ్య హక్కులు మరో దేశానికి దక్కితే.. శ్రీలంక ఈ టోర్నీలో ఆడుతుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా ర్యాంకింగ్స్‌లో అర్హత లేని దేశానికి ఆతిథ్యం దక్కితే అర్హత నిబంధనలను ఎలా మార్చాలన్న అంశంపై కూడా స్పష్టత రావాల్సి ఉంది. అయితే ఐసీసీ ఇప్పటివరకు ఎలాంటి కొత్త అర్హత విధానాన్ని ప్రకటించలేదు.

## గంగూలీ కెప్టెన్సీలో టీమిండియా వ్యక్తిత్వమే మారిపోయింది



భారత క్రికెట్ చరిత్రలో సౌరభ్ గంగూలీది ప్రత్యేక అధ్యాయం. కెప్టెన్‌గా జట్టుకు దూకుడు నేర్పిన దాదా.. ప్రత్యర్థులు స్లెడ్జింగ్ చేస్తే మౌనంగా ఉండకుండా తిరిగి బదులివ్వాలనే ధైర్యాన్ని భారత ఆటగాళ్లలో నింపాడని మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా వెల్లడించాడు. గంగూలీకి ఉన్న 'నేనే కింగ్' అనే మైండ్‌సెట్ క్రమంగా జట్టు మొత్తానికీ అలవడిందని వెల్లడించాడు. గంగూలీ కెప్టెన్సీలో భారత జట్టు వ్యక్తిత్వమే మారిపోయిందని గుర్తుచేసుకున్నాడు.'గంగూలీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు ఎవరైనా మమ్మల్ని స్లెడ్జ్ చేస్తే.. మేమూ తిరిగి బదులివ్వడం మొదలుపెట్టాం. అంతకుముందు ఆ కోపాన్ని లోపలే ఉంచుకుని.. దాన్ని ఆటలో చూపించేవాళ్లం. కానీ గంగూలీ వచ్చిన తర్వాత స్లెడ్జింగ్‌కు స్లెడ్జింగ్‌తోనే సమాధానం ఇవ్వడం మొదలైంది. అతడి ముద్దుపేరు మహారాజ్. ఎప్పుడూ 'నేనే కింగ్' అనే భావనతో ఉంటాడు. ఆ ధోరణి క్రమంగా జట్టులోనూ కనిపించడం మొదలైంది. నా తొలి ఆస్ట్రేలియా పర్యటనకు, 2003లో జరిగిన చివరి పర్యటనకు మధ్య ఈ మార్పు స్పష్టంగా కనిపించింది. మొదట్లో మా స్పందన అంతా నియంత్రితంగా, అంతర్గతంగా ఉండేది. 2003 నాటికి మాత్రం ఎవరైనా ఏదైనా అంటే.. మేమూ వారికి తిరిగి సమాధానం ఇచ్చే వాళ్లం. గంగూలీ వేసిన పునాదిపైనే ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు' అని దాస్‌గుప్తా పేర్కొన్నాడు. గంగూలీ భారత జట్టుకు 196 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో నాయకత్వం వహించాడు. ఇందులో 97 విజయాలు, 79 ఓటములు, 15 డ్రాలు ఉన్నాయి. టెస్టుల్లో 49 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించి 21 విజయాలు, 13 ఓటములు, 15 డ్రాలు నమోదు చేశాడు. గంగూలీ సారథ్యంలో 2001లో ఆస్ట్రేలియాపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో చిరస్మరణీయ విజయం సాధించిన భారత్.. 2002లో లీడ్స్‌లో, 2003లో అడిలైడ్‌లోనూ చారిత్రక టెస్టు విజయాలు నమోదు చేసింది. 2002 నాట్‌వెస్ట్ ట్రోఫీ విజయం, 2003 వన్డే ప్రపంచకప్‌లో రన్నరప్ కావడం కూడా గంగూలీ కెప్టెన్సీలోనే జరిగాయి.

చైతన్య రథం సినిమా

సోమవారం 31 ఆగస్టు 2026 X

# బాలయ్య వర్సెస్ నాగార్జున.. ఎవరు గెలుస్తారో?







బాక్సాఫీస్ వద్ద ఒకే తేదీన సినిమాలు పోటీపడటం కొత్తేమీ కాదు. కానీ ఒకే రోజు ఇద్దరు సీనియర్ స్టార్ హీరోల సినిమాలు వస్తున్నాయంటే అభిమానులకు పండగే అని చెప్పాలి. అలాంటి భారీ బాక్సాఫీస్ రేసుకే రాబోయే క్రిస్మస్ సీజన్ వేదిక కాబోతోంది. తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పటికే ఎన్నో క్రేజీ క్లాష్‌లు చూశాం. కానీ చాలా రోజుల తర్వాత ఒకే రోజున థియేటర్లలోకి వచ్చేందుకు ఇద్దరు దిగ్గజ హీరోలు సిద్ధమవుతున్నారు. వారే నటసింహం నందమూరి బాలకృష్ణ, కింగ్ అక్కినేని నాగార్జున. నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వం లో ‘ఎన్‌బీకే111’ అనే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ‘వీరసింహారెడ్డి’ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు రాబట్టింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. నిజానికి ఈ చిత్రాన్ని దసరా బరిలో దించాలని నిర్మాతలు ప్లాన్ చేశారు. కానీ షూటింగ్ సమయంలో బాలయ్యకు గాయం కావడంతో ప్రాజెక్ట్ కొద్దిగా జాప్యమైంది. దీంతో ఈ మాస్ ధమాకాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావాలని మేకర్స్ నిర్ణయించారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు, అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 100వ చిత్రం ‘కింగ్ 100’ను కూడా అదే డిసెంబర్ 24న రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. రా. కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మైలురాయి చిత్రంపై అక్కినేని అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. సొంత బ్యానర్‌లో ఎంతో గ్రాండ్‌గా తెరకెక్కుతున్న ఈ 100వ సినిమాను కూడా క్రిస్మస్ రేసులోనే నిలపాలని ప్లాన్ చేయడంతో.. బాలయ్య, నాగ్ సినిమాల మధ్య నేరుగా బాక్సాఫీస్ క్లాష్ ఏర్పడింది. అంతేకాదు, ఈ టాలీవుడ్ వార్‌కి తోడుగా బాలీవుడ్ నుంచి షారుఖ్ ఖాన్ నటిస్తున్న ‘కింగ్’ సినిమా కూడా అదే క్రిస్మస్ సీజన్‌ను టార్గెట్ చేస్తోందని టాక్. షారుఖ్ ఖాన్‌కు తెలుగులో క్రేజ్ ఉన్నప్పటికీ, బాలయ్య–నాగార్జున నేరుగా పోటీ పడుతుండటంతో తెలుగు రాష్ట్రాల్లో వీరి ప్రాజెక్టుల పైనే అందరి దృష్టి. అయితే ఈ బాక్సాఫీస్ పోరులో అందరినీ ఆందోళనకు గురిచేస్తున్న అసలు ముప్పు హాలీవుడ్ నుంచి వస్తోంది. మార్వెల్ స్టూడియోస్‌కి చెందిన మోస్ట్ అవైటెడ్ మూవీ ‘అవెంజర్స్: డూమ్స్‌డే’ డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. మార్వెల్ సినిమా లకు ఇండియాలో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇటీవల ‘ది ఒడిస్సీ’, ‘స్పైడర్ మ్యాన్’ వంటి సినిమాలు మన ప్రాంతీయ సినిమాలకు పోటీగా నిలిచి బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు సాధించాయి. ఈ పరిస్థితుల్లో ‘అవెంజర్స్’ ప్రభావం ఉంటే క్రిస్మస్ వారంలో స్క్రీన్ల కోసం పోటీ మరీ తీవ్రంగా మారే అవకాశం ఉంది. మరి ఈ ఊహించని డిసెంబర్ 24 క్లాష్‌ను బాలయ్య, నాగార్జున ఇద్దరూ కొనసాగిస్తారా? లేక రిస్క్ ఎందుకు అని భావించి చివరి నిమిషంలో ఎవరైనా వెనక్కి తగ్గుతారా? అన్నది వేచి చూడాలి.

# ఆదర్శ కుటుంబం వాయిదా..



*విక్టరీ వెంకటేష్– త్రివిక్రమ్ కాంబోలో వస్తోన్న చిత్రం ఆదర్శ కుటుంబం. ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తుం డగా నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లిమ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దసరా కానుకగా ఈ సినిమాను అక్టోబర్ 2న రిలీజ్ చేయడానికి మేకర్స్ ముందుగానే ప్లాన్ చేశారు. దానికి తగ్గట్లుగానే రిలీజ్ డేట్‌ని కూడా అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఆదర్శ కుటుంబం అనుకున్న సమయానికి రావడం లేదని తెలుస్తోంది. ముందుగా అనుకున్న అక్టోబర్ 2 విడుదల తేదీన ఈ సినిమా రావడం లేదని సమాచారం. ఇంకా షూట్ ఫినిష్ కాకపోవడంతో ఈ సినిమాని వాయిదా వేసినట్లు టాక్. ప్రస్తుతం క్లైమాక్స్ షూట్ బ్యాలెన్స్ ఉందని.. అలాగే ఓ సాంగ్ కూడా షూట్ చేయాల్సి ఉందని తెలుస్తోంది. సెప్టెంబర్ రెండో వారంలో సాంగ్ షూట్ చేయనున్నారట. ఇంత వర్క్ బ్యాలెన్స్ ఉండడంతో అక్టోబర్ 2 కి సినిమాను రిలీజ్ చేయలేమని మేకర్స్ భావిస్తున్నారట. ఇప్పుడున్న సమాచారం ప్రకారం సినిమాను అక్టోబర్ 9కి వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అది కుదరకపోతే అక్టోబర్ 16న విడుదల చేసే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. వెంకటేష్ – త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడం, దానికి తోడు టైటిల్ ప్రకటించినప్పటి నుంచి ఉన్న భారీ అంచనాల వల్ల ఈ సినిమాపై బిజినెస్ పరంగానూ మంచి క్రేజ్ నెలకొంది. ఎస్. తమన్ సంగీతం మరింత హైప్ తీసుకొచ్చింది. త్రివిక్రమ్ మార్క్ సంభాషణలు, వెంకటేష్ ఫ్యామిలీ ఎమోషన్స్ మిళితమై రానున్న ఈ చిత్రంపై అభిమానులు భారీగా అంచనాలను పెట్టుకున్నారు. కొత్త డేట్‌తో వస్తోన్న ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.*

# వారణాసి తరువాత.. వాట్ నెక్స్ట్!



సూపర్‌స్టార్ మహేష్ బాబు, ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం ‘వారణాసి’. ఈ చిత్రం కోసం మహేష్ ఎన్నడూ లేని విధంగా కష్టపడుతూ తన పూర్తి సమయా న్ని కేటాయించారు. ప్రస్తుతం మహేష్ దృష్టంతా వారణాసి మీద తప్ప, మరో సినిమా గురించి లేదు. ఈ సినిమా కోసం ఏకంగా మూడేళ్ల పాటు ఎలాంటి కొత్త కమిట్‌మెంట్స్ లేకుండా కేవలం ఈ ఒక్క ప్రాజెక్ట్‌పైనే మహేష్ పూర్తిగా దృష్టి పెట్టారు. ఇండియన్ సినిమా చరిత్రలోనే మైలురాయిగా నిలవబోయే ఈ ప్రాజెక్ట్ కోసం మహేష్ పడుతున్న శ్రమ, ఆయన ఇస్తున్న కమిట్‌మెంట్ అభిమా నుల్లో అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. అయితే టాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ కల్లా మహేష్ బాబు ఈ చిత్రం షూటింగ్ నుండి పూర్తిగా రిలీవ్ కానున్నారు. 2027 ఫిబ్రవరి నుంచి ‘వారణాసి’ సినిమా ప్రమోషన్స్ అధికారికంగా ప్రారంభమయ్యే వరకు మహేష్ బాబుకు మధ్యలో భారీగా సమయం లభిస్తోంది. ఈ గ్యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఈ నేపథ్యం లో బ్యాక్–టు–బ్యాక్ రెండు కొత్త ప్రాజెక్ట్‌లను పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలైన మైత్రీ మూవీ మేకర్స్, ఏషియన్ సునీల్, దిల్ రాజు, కేవీఎన్ ప్రొడక్షన్స్, అలాగే పాన్–ఇండియా రేంజ్‌లో దూసుకెళ్తున్న హోంబలే ఫిలింస్ వంటి దిగ్గజ సంస్థల అధినేతలు ఇప్పటికే మహేష్‌ను కలిసి కథలు చర్చించారు. అయితే భారీ నిర్మాణ సంస్థల నుంచి ఆఫర్లు క్యూ కట్టినప్పటికీ, ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇప్పటివరకు పూర్తిగా ఫైనల్ కాలేదు. మహేష్ బాబు తన నెక్స్ట్ లైనప్ కోసం ఏ మార్గాన్ని ఎంచుకోవాలనే దానిపై తీవ్రమైన ఆలోచనలో ఉన్నారు. ఓవైపు తెలుగు దర్శకుడితో స్ట్రైట్ కమర్షియల్ సినిమా చేయాలా, లేక పాన్–ఇండియన్ స్థాయికి తగ్గట్టుగా భారీ విజన్ ఉన్న డైరెక్టర్‌తో వెళ్లాలా అనే సంధిగ్దత కొనసాగుతోంది. ఇండస్ట్రీలో కొందరు ప్రముఖ స్టార్ డైరెక్టర్ల పేర్లు బలంగా వినిపిస్తున్నప్పటికీ, వారంతా ప్రస్తుతం వేర్వేరు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. దీంతో సరైన కథ, పర్‌ఫెక్ట్ కాంబినేషన్ సెట్ చేయడంపైనే ఇప్పుడు ప్రధానంగా చర్చలు జరుగుతున్నాయి. రాజమౌళి సినిమా తర్వాత మహేష్ బాబు చేయబోయే సినిమాలపై ప్రేక్షకుల్లో, ట్రేడ్ వర్గాలలో విపరీతమైన ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఈ కన్ఫ్యూషన్ అంతా వీడి, మహేష్ బాబు తన తదుపరి చిత్రాలపై పూర్తి స్పష్టత ఇవ్వనున్నారు. బాక్సాఫీస్ వద్ద మరోసారి సరికొత్త రికార్డులు సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ సూపర్ స్టార్ నెక్స్ట్ స్టెప్స్ ఎలా ఉండబోతున్నాయనేది ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బాలయ్య – కొరటాల మూవీలో కోలీవుడ్ హీరో?

నటసింహం నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్‌ల తో బాక్సాఫీస్ దగ్గర దూసుకుపోతున్నారు. వయసుతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ మాస్ ఎంటర్‌టైనర్లతో థియేటర్లలో పూనకాలు తెప్పిస్తున్నారు. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ‘ఎన్‌బీకే 111’ వర్కింగ్ టైటిల్‌తో ఒక పవర్ ప్యాక్డ్ సినిమా చేస్తున్నారు. ‘వీరసింహారెడ్డి’ లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇందులో బాలయ్య సరసన చందమామ కాజల్ అగర్వాల్ కథానాయికగా నటిస్తుండగా, మంచు మనోజ్ ఒక కీలకమైన, పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ అభిమానుల్లో అంచనాలను ఆకాశాన్ని తాకేలా చేసింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్‌పై ఉండగానే, బాలయ్య తన తదుపరి చిత్రం చీదీఖ112 కోసం సిద్ధమవుతున్నారు. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కనుంది. బాలకృష్ణ – కొరటాల శివ కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా కావ డంతో నందమూరి అభిమానులతో పాటు సాధారణ సినీ ప్రేక్షకు ల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. నిజానికి ఈ సినిమా ఎప్పుడో పట్టాలెక్కాల్సి ఉంది. అయితే బాలయ్యకు గాయం కావడంతో షూటింగ్ కాస్త ఆలస్యమైంది. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటుండగా, అక్టోబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను వేగవంతం చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఒక కోలీవుడ్ స్టార్ హీరో నటిస్తున్నట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. ఆ హీరో మరెవరో కాదు.. కోలీవుడ్ హ్యాండ్‌సమ్ హీరో ఆర్య. కొరటాల శివ ఈ సినిమాలో ఒక పోలీస్ క్యారెక్టర్‌ను చాలా పవర్ ఫుల్‌గా, ప్రత్యేకంగా డిజైన్ చేశారట. ఆ క్యారెక్టర్ కోసం ఆర్యను సంప్రదించినట్లు తెలుస్తోంది. ఆర్యకు తెలుగు ప్రేక్షకులతో మంచి అనుబంధమే ఉంది. గతంలో అల్లు అర్జున్ ‘వరుడు’ సినిమాలో విలన్‌గా మెప్పించిన ఆర్య, ఆ తర్వాత అనుష్క ‘సైజ్ జీరో’, వెంకటేష్ ‘సైంధవ్’ చిత్రాల్లో కీలక పాత్రలు చేశారు. ఇప్పుడు బాలయ్య సినిమాలో ఈ పోలీస్ రోల్ కనుక ఆర్య ఖరారైతే సినిమా రేంజ్ మరోలా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సాధారణంగా కొరటాల శివ సినిమా అనగానే కేవలం మాస్ ఎలిమెంట్స్ మాత్రమే కాకుండా, బలమైన సామాజిక నేపథ్యం,



కుటుంబ భావోద్వేగాలు ఉంటాయి. ‘దేవర’ తర్వాత కొరటాల చేస్తున్న సినిమా కావడంతో కథపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. బాలయ్యను ఇప్పటివరకు చూడని ఒక పూర్తి స్థాయి మాస్, ఎమోషనల్ అవతార్‌లో చూపించబోతున్నారట. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. మరి బాలయ్య – కొరటాల శివ కాంబినేషన్‌లో రానున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సునామీ సృష్టిస్తుందో చూడాలంటే సినిమా విడుదల అయ్యే వరకు ఎదురుచూడక తప్పదు.